సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
# ప్రజల అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8

**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 285 పేజీలు: 8 శుక్రవారం 28-2-2025 వెల: 5/రూ -

## రేవంత్.. నిరూపించే దమ్ముందా?

- నేను ఒక్క ప్రాజెక్టు అడ్డుకున్నట్లు తేలినా.. దేనికైనా రెడీ
- మెట్రో ప్రాజెక్టు రెండో దశకు రాష్ట్రం వద్ద పైసలే లేవు
- కావాలనే నన్ను, కేంద్ర సర్కారును బద్నాం చేసే కుట్ర
- మోదీ అనుమతితోనే హామీలిచ్చారా?: కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, : తెలంగాణకు సంబంధించిన ఏ ప్రాజెక్టునైనా తాను అడ్డుకున్నానని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. గురువారం ఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మెట్రో రెండో దశను కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. "ఎన్నికల ముందు హామిలిచ్చేటప్పుడు.. కేంద్రంలోని

మిగతా 2లో





# పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యం

- అర్హులైన పేదలను గుర్తిస్తున్న ప్రభుత్వం
- ఆర్థికంగా మెరుగ్గా ఉన్న కుటుంబాలతో సాయం
- ఎల్లుండి నాటికి 10 జిల్లాల్లో సర్వే పూర్తి
- 8 నుంచి 18 వరకూ మరో 16 జిల్లాల్లో సర్వే
- 4 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు
- పైలట్‌గా 5,869 కుటుంబాలకు లబ్ధి: చంద్రబాబు

అమరావతి, : పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతిపాదించిన పీ4 కార్యక్రమాన్ని ఉగాది నుంచి ప్రారంభిస్తున్నట్టు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో ఇప్పటికే అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలకు అదనంగా ఈ నూతన విధానాన్ని అమలు చేయనుంది. దీనికి సంబంధించి 'పీ4, కుటుంబ సాధికారత– ప్రయోజనాల నిర్వహణ వ్యవస్థ'పై సీఎం చంద్రబాబు గురువారం ఉండవల్లి నివాసంలో శాఖాపరమైన సమావేశం నిర్వహించారు. పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలకు ఆర్థికంగా మెరుగ్గా ఉన్న కుటుంబాలు ఆర్థిక చేయూతనివ్వడమే ఈ విధానం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. రాష్ట్రంలోని

మిగతా 2లో

## తెలంగాణ ప్రాజెక్టులను సర్వనాశనం చేసింది మీరే

- పదేళ్ల పాలనలో ఎస్ఎల్‌బీసీకి కరెంట్ కూడా ఇవ్వలేదు
- బీఆర్ఎస్ పాలకులు జేబులు నింపుకోవడానికే ప్రాధాన్యం ఇచ్చారు
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



అచ్చంపేట రూరల్: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేయడం కంటే.. వారి జేబులు నింపుకోవడంపైనే శ్రద్ధ చూపారని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రాజెక్టులను సర్వనాశనం చేసిన ఘనత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులదేనని చెప్పారు. గురువారం దోమలపెంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలను వెల్లడించారు. నల్లగొండ జిల్లా ప్రజలను ఫ్లోరైడ్ నీటి నుంచి కాపాడటంతోపాటు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించి పరుగులు పెట్టించారన్నారు. సొరంగ పనులు ముందుకుసాగడానికి గత ప్రభుత్వం కరెంట్ కూడా అందించలేదని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ వద్ద ఎంతో నిష్ణాతులైన రెస్క్యూ బృందాలతో సహాయక చర్యలు జరుగుతున్నాయన్నారు. పూర్తిగా పారదర్శకంగా దేశ, విదేశాల్లో ఉన్న టన్నెల్ నిపుణులతో సమన్వయం చేసుకొని రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్నామని తెలిపారు. 11 ఏజెన్సీలను కోఆర్డినేట్ చేసి పనులు పర్యవేక్షిస్తున్నామన్నారు. రెండుమూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తవుతుందని, రెండు,మూడు నెలల్లో టన్నెల్ పనులు పునఃప్రారంభించడమే ప్రభుత్వ లక్ష్యమని

- మిగతా 2వ పేజీలో

## విచారణకు రండి

- మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు బెజవాడ పోలీసుల నోటీసులు
- పోక్సో కేసులో బాధితుల పేర్ల వెల్లడిపై గత ఏడాది ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు



## 6 రోజుల్లో తట్టెడు మట్టీ తీయలేదు

- సీఎంకు వచ్చి చూసే సమయం లేదా?
- రాష్ట్ర ప్రభుత్వంపై హరీశ్ ధ్వజం
- రోడ్డుపైనే శ్రేణులతో బైఠాయింపు

2లో

నాగర్‌కర్నూల్ ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగి ఆరు రోజులు గడుస్తున్నా లోపల చిక్కుకున్న 8 మందిని కాపాడలేకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కన్పిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్




## రాష్ట్రం క్రేజ్ పెట్టుబడులతో తెలిసొచ్చింది

- అనుమానించిన వాళ్లే అభినందిస్తున్నారు
- రాష్ట్రాభివృద్ధిని ప్రపంచమే అంగీకరించింది
- గోల్ఫ్ కోర్స్–విల్లా భూముల వివాదాన్ని
- సామరస్యంగా పరిష్కరించుకుందాం
- సీఎంను కలిసిన 'ఎమ్మార్' వ్యవస్థాపకుడు
- గత అధికారుల కమిటీకి అదనంగా న్యాయ
- నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలన్న సీఎం
- ప్రస్తుత విలువ రూ.40 వేల కోట్ల పైనే

హైదరాబాద్: తెలంగాణ సత్తా ఏంటో, దానికున్న క్రేజ్ ఏంటో గత రెండు దఫాల దావోస్ సమావేశాల్లో కుదిరిన ఒప్పందాలతో, తాజాగా ముగిసిన బయోఏషియా సదస్సుతో ప్రపంచానికంతటికీ తెలిసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ రైజింగ్.. తెలంగాణ రైజింగ్ అని తాను అన్నప్పుడు మొదట్లో సాధ్యమేనా? అని కొందరు సందేహాలు వ్యక్తం చేశారని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రానికి వస్తున్న భారీ పెట్టుబడులు, ఏర్పాటవుతున్న భారీ పరిశ్రమలు, జరుగుతున్న పరిణామాలతో అందరూ తమ సత్తాను అంగీకరిస్తున్నారని

2లో

## అసౌకర్యం కలిగితే క్షమించండి



2లో

- ఐక్యతా మహాయజ్ఞం.. మహా కుంభమేళా
- మేనేజ్‌మెంట్, ప్లానింగ్ నిపుణులకు ఇదో అధ్యయనాంశం
- ప్రపంచంలో దీనికి సమానమైన ఉదాహరణ మరోటి లేదు: మోదీ



## కూటమి సర్కార్ వికటాట్టహాసం

- పోసానిని ఉగ్రవాదిలా 9 గంటలపాటు ఎస్పీ విచారిస్తారా?
- భావ ప్రకటన హక్కు ఓ వర్గం వారికేనని హుంకరింపు
- పోసాని కృష్ణమురళి అక్రమ అరెస్టే ఇందుకు నిదర్శనం
- ప్రశ్నించే వారికి వేధింపులా? రేపటి తేదీ వేసి ఈ రోజే అరెస్టా?
- 15 గంటల పాటు ఎక్కడుంచారో చెప్పకుండా కక్ష సాధింపా?
- పోసానిపై నమోదైంది దేశ ద్రోహం కేసా? హత్య కేసా?

రాయచోటి: రెడ్‌బుక్ రాజ్యాంగమే పరమావధిగా రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం బరితెగించింది. సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై కక్ష సాధించడం కోసం నిబంధనలకు తిలోదకాలు వదిలింది. తమను అడిగే వారే లేరని, ఎవరైనా ప్రశ్నిస్తే అంతు చూసేదాకా వదలమన్నట్లు వ్యవహరిస్తోంది. పోలీసులను అడ్డం పెట్టుకుని కక్ష సాధింపుకు పాల్పడుతోంది. ఎప్పుడో పదేళ్ల కిందట నంది

# పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు గ్రామాల్లో పీ4 విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలుచేసేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని, దీనిద్వారా 5,869 కుటుంబాలకు లబ్ధి కలుగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. అర్హత కలిగిన కుటుంబాలను గ్రామ, వార్డు సచివాలయాల్లోని డేటా, కుటుంబ సర్వే, గ్రామసభల ద్వారా ధ్రువీకరిస్తామని వివరించారు. 2 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాల మెట్ట భూమి ఉన్న భూ యజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయ పన్ను చెల్లిస్తున్నవారిని, 4 చక్రాల వాహనాలు ఉన్నవారు, 200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్నవారు, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి ఉన్నవారు, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలను ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. 40లక్షల కుటుంబాలు పీ4 విధానంలో లబ్ధిపొందేందుకు అర్హులని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారించింది.

**కొనసాగుతున్న కుటుంబ సర్వే**

కుటుంబ సర్వే మొదటి దశ కింద 10 జిల్లాల్లో ఫిబ్రవరి 20 నుంచి చేపట్టిన సర్వే మార్చి 2 నాటికి పూర్తవుతుంది. 52 లక్షల కుటుంబాలకుగాను 27 లక్షల కుటుంబాల సర్వే పూర్తయింది. రెండోదశ లో మిగిలిన 16జిల్లాల్లో మార్చి 8నుంచి ప్రారంభించి 18నాటికి పూర్తి చేస్తారు. ఈ 16 జిల్లాల్లో 76 లక్షల కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంది. ఈ పీ4 విధానం అమల్లోకి వచ్చినా ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధిదారుల జాబితాలో ఎలాంటి మార్పులు ఉండవు. లబ్ధిదారుల ధ్రువీకరణ పూర్తయ్యాక సమృద్ధి బంధనమ్ ప్లాట్‌ఫాంలో ఆ కుటుంబాల వివరాలు పొందుపరుస్తారు. ఈ కుటుంబాల మధ్య జరిగే ఆర్థిక కార్యకలాపాల్లో ఎక్కడా ప్రభుత్వ జోక్యం ఉండదు. కుటుంబాలు, వ్యక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చు.

**దాతలను ఎలా గుర్తిస్తారు?**

పీ4 పరిధిలోకి వచ్చే పేదల కుటుంబాలను గుర్తిస్తున్న ప్రభుత్వం... దాతలను ఎప్పుడు, ఎలా గుర్తిస్తుందో ఇంకా స్పష్టత లేదు. ఈ ఏడాది ఆగస్టు నాటికి 5 లక్షల కుటుంబాలను ఈ పథకం పరిధిలోకి తేవాలని లక్ష్యం కూడా పెట్టుకున్నారు. కానీ, మొత్తం సమీక్షలో దాతల గురించి చర్చకు రాలేదని సమాచారం.

**'సమృద్ధి బంధనమ్'... ఇదేం భాష?**

రాష్ట్ర ప్రభుత్వంలో సమాంతర వ్యవస్థను నడిపిస్తున్న ఉత్తరాది కన్సల్టెంట్ల భాష ఓ పట్టాన అర్థం కావడం లేదు. పీ4 విధానంలో లబ్ధిదారులను, దాతల కుటుంబాలను ఒక్కచోట కలిపేందుకు ఐటీ శాఖ రూపొందించిన వేదికకు సమృద్ధి బంధనమ్ అనే పేరు పెట్టారు. తెలుగు ప్రజల కోసం రూపొందించిన పీ4 పథకంతో పాటు వేదిక పేరు కూడా జనాల్లోకి మాత్రం ఆశించినంతగా వెళ్లడం లేదని చెబుతున్నారు.

# విచారణకు రండి

అనంతపురం: వైసీపీ మాజీ ఎంపీ, ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్‌కు విజయవాడ సైబర్ క్రైం పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోక్సో కేసులో బాధితుల వివరాలను మీడియా సమావేశంలో ఆయన బహిరంగంగా వెల్లడించారంటూ రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ గత ఏడాది నవంబరు 2న ఫిర్యాదు చేశారు. దీంతో మాధవ్‌పై విజయవాడ సైబర్ క్రైం పోలీసులు బీఎన్ఎస్ 72, 79 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గురువారం రాత్రి విజయవాడ నుంచి వారు అనంతపురం వచ్చి మాధవ్ నివాసానికి వెళ్లారు. ఈ కేసులో మార్చి 5న విజయవాడలో విచారణకు రావాలని సూచించారు. విజయవాడ పోలీసులు ఆయన ఇంటికి వచ్చారని, అరెస్టు చేయబోతున్నారని ప్రచారం జరగడంతో మాధవ్ అనుచరులు, వైసీపీ శ్రేణులు అక్కడకు చేరుకున్నారు. అయితే పోలీసులు నోటీసులు మాత్రమే ఇచ్చి వెళ్లిపోయారు. కాగా.. పోలీసుల నుంచి నోటీసులు అందుకున్న మాధవ్ మీడియాపై నోటి దురుసు ప్రదర్శించారు. 'పోలీసు ఆఫీసర్‌గా పనిచేశారు కదా..! పోక్సో కేసులో బాధితుల పేర్లు బయటకు చెప్పకూడదనే విషయం తెలియదా..' అని విలేకరులు ప్రశ్నించడంతో ఆయన వారిపై ఆవేశంతో ఊగిపోయారు. 'మీది ఏ టీవీ..? ఏ మీడియా..? ఏ పత్రిక..' అంటూ చిందులు వేశారు. తర్వాత నోటీసులపై స్పందిస్తూ... తన న్యాయవాదులతో చర్చించి.. మార్చి 5న విచారణకు వెళ్లాలో లేదో నిర్ణయించుకుంటానని తెలిపారు. ఆ రోజు తనకెలాంటి కార్యక్రమాలూ లేకపోతే విచారణకు హాజరవుతానని, లేదంటే గడువు కోరతానని చెప్పారు.

# ఆ మరణాలను బీఆర్ఎస్‌కు అంటగట్టడమేంటి?

హైదరాబాద్, :కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై పోరాడిన రాజలింగమూర్తి, ఆయన తరఫున వాదించిన న్యాయవాది సంజీవరెడ్డి, డ్రగ్స్ కేసు నిందితుడు కేదార్ మరణాలపై సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తప్పుపట్టారు. ఏమాత్రం సంబంధంలేని బీఆర్ఎస్‌కు ఈ సంఘటనలను ఎందుకు అంటగడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. ఇది బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి ఆడుతున్న డ్రామా అని మండిపడ్డారు. ప్రతీ విషయంలో బీజేపీతో కలిసి పని చేస్తున్న రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారని కవిత అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్య భాగస్వామ్యం ఉందని, అందులో భాగంగానే ఆ రెండు పార్టీల నేతలు లేనిపోని విషయాలను బీఆర్ఎస్‌కు అంటగడుతున్నారని తెలిపారు. న్యాయవాది సంజీవ రెడ్డి ఆరు నెలల క్రితం కోర్టులో అందరి కళ్ల ముందే ప్రాణాలు కోల్పోయారని, రాజలింగమూర్తి భూవివాదాల వల్ల హత్యకు గురయ్యారని ఆ జిల్లా ఎస్పీ చెప్పారని కవిత గుర్తు చేశారు. అలాగే, దుబాయ్‌లో ఒక వ్యక్తి నిద్రలోనే చనిపోయారని పత్రికల్లో వచ్చిందన్నారు. కానీ, ఈ సంఘటనలను ముఖ్యమంత్రి బీఆర్ఎస్‌కు ఎందుకు అంటగడుతున్నారని ప్రశ్నించారు.

# రాష్ట్రం క్రేజ్ పెట్టుబడులతో తెలిసొచ్చింది

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. తమ ప్రభుత్వాన్ని అనుమానించినవాళ్లే నేడు అభినందిస్తున్నారని చెప్పారు. దావోస్ సమావేశాల్లో మొదటి దఫా రూ.41 వేల కోట్లు, రెండోసారి రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలను సాధించామని ప్రస్తావించారు. బుధవారం ముగిసిన బయోఏషియా అంతర్జాతీయ సదస్సులో దిగ్గజ ఫార్మా కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాలు సానుకూల వాతావరణానికి అద్దం పట్టాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రపంచమంతా ఒప్పుకుంటోందని, ఇక తెలంగాణ పరుగు ఆగదని వ్యాఖ్యానించారు. మాదాపూర్‌లో 3.2 లక్షల చదరపు అడుగుల్లో, 5 వేల ఉద్యోగుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం హైదరాబాద్, తెలంగాణ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా, రాష్ట్రంగా నిలిచాయని చెప్పారు. ఇప్పుడు మన పోటీ ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు నగరాలతో కాదని, ప్రపంచ స్థాయి నగరాలతోనని స్పష్టం చేశారు. రాష్ట్రం అనేక రంగాల్లో సాధించిన పెట్టుబడులే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఎలక్ట్రానిక్ వాహనాలను ప్రోత్సహించడంలో, పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నంబర్ 1గా ఉందని చెప్పారు. రాష్ట్రం డేటా సెంటర్ల హబ్‌గా, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్, స్కిల్ డెవలప్‌మెంట్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ రంగాల్లో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణ అత్యధిక పెట్టుబడులను ఆకర్షించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. కృత్రిమ మేధ (ఏఐ)ను ముందుగా అందిపుచ్చుకున్నామని ప్రస్తావించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల జీడీపీ కలిగిన రాష్ట్రంగా మార్చుతామని చెప్పినప్పుడు కొందరు సాధ్యం కాదన్నారని, తాము సాధించిన పెట్టుబడులు అది సాధ్యమేనని నిరూపిస్తున్నాయని చెప్పారు. 60 దేశాల్లో డిజిటల్, ఇంజనీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో 2.2 లక్షల మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ దేశ గౌరవాన్ని పెంచిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2007లో హైదరాబాద్‌లో ప్రారంభమైన హెచ్‌సీఎల్.. ఇప్పుడు కొత్త క్యాంపస్ ఏర్పాటుతో మరో ఐదువేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు.

**సిటీ కంపెనీలకు 15 పేటెంట్లు**

నైపుణ్యాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యునివర్సిటీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కూడా భాగస్వామి కావాలని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. ఆనంద్ మహీంద్రా లాంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలను యునివర్సిటీలో భాగస్వామ్యం చేశామని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఏర్పాటులో ఐటీరంగం కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నూతన ఆవిష్కరణలకు హైదరాబాద్ హబ్‌గా మారిందని, ఇటీవలే నగరానికి చెందిన టెక్ కంపెనీలు 15 పేటెంట్లు పొందాయని ప్రస్తావించారు. త్వరలోనే క్వాంటం కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. ఇందుకు సంబంధించి స్విట్జర్లాండ్ దిగ్గజ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో సి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# 6 రోజుల్లో తట్టెడు మట్టీ తీయలేదు

(మొదటి పేజీ తరువాయి)

రెడ్డికి సంఘటనా స్థలాన్ని పరిశీలించే సమయం లేదా, ఆయనకు ఎమ్మెల్సీ ఎన్నికలే ముఖ్యమయ్యాయా అని ప్రశ్నించారు. టన్నెల్‌లో సహాయక చర్యలు నామమాత్రంగా జరుగుతున్నాయని, ఆరు రోజుల్లో తట్టెడు మట్టి కూడా బయటికి తీయకపోవడం ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్‌లో కుర్చీల కొట్లాట మొదలైందని, ప్రజా సమస్యలను గాలికొదిలేసి మంత్రులు హెలికాప్టర్లలో విహారయాత్రలు చేస్తున్నారని, ఇంటర్వ్యూలు ఇవ్వడంలో పోటీ పడుతున్నారని విమర్శించారు. గురువారం హరీశ్‌రావుతో పాటు మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మర్రి జనార్ధన్ రెడ్డి తదితరులు టన్నెల్‌ను పరిశీలించేందుకు దోమలపెంట చేరుకున్నారు. పోలీసులు ముందు అనుమతించినా ఎక్కువమంది సభ్యులు గుంపుగా వెళుతుండటం, ఫొటోగ్రాఫర్లు, అనుమతి లేని వ్యక్తులు ఉండడంతో అభ్యంతరం తెలిపారు. దీంతో బీఆర్ఎస్ బృందం కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపగా తర్వాత కొంతమందిని అనుమతించారు. సొరంగం లోపలికి వెళతామన్న వారి అభ్యర్థనను అధికారులు తిరస్కరించారు. ఈ సందర్భంగాను, అంతకుముందు గండిపేట మండలం కోకాపేట్‌లో తన నివాసం వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఆరో రోజు కూడా కన్వేయర్ బెల్టు పునరుద్ధరణ జరగలేదని, టన్నెల్ బోరు మెషీన్ శిథిలాలను బయటకు తీయడానికి నాలుగు రోజుల సమయం అవసరమా అని ప్రశ్నించారు. టన్నెల్‌లో భారీ ప్రమాదం జరిగితే ప్రభుత్వాన్ని మొద్దునిద్ర ఆవహించిందని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం కక్కుర్తి పడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే టన్నెల్ కూలిందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడటానికి సిగ్గుండాలని వ్యాఖ్యానించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో రూ.3,300 కోట్ల పని జరిగితే... పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎస్ఎల్‌బీసీకి రూ.3,900 కోట్లు కేటాయించామన్నారు. వరుసగా రెండేళ్లు కరోనా వచ్చినా 12 కిలోమీటర్ల టన్నెల్‌ను పూర్తి చేశామన్నారు.

# కూటమి సర్కార్ వికటాట్టహాసం

అవార్డును తిరస్కరిస్తూ చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడెవరో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయడమే ఇందుకు నిదర్శనం. ఈ క్రమంలో బుధవారం రాత్రి 8.45 గంటలకు హైదరాబాద్ గచ్చి'చిలిలోని ఆయన నివాసంలోకి అన్నమయ్య జిల్లా సంబేపల్లె ఎస్ఐ భక్తవత్సలం ఆధ్వర్యంలోని పోలీసు బృందం అక్రమంగా చొచ్చుకెళ్లి, అదుపులోకి తీసుకున్నది మొదలు.. గురువారం మధ్యాహ్నం సుమారు 12 గంటల వరకు ఎక్కడెక్కడో తిప్పుతూ భయభ్రాంతులకు గురి చేసింది. 15 గంటల తర్వాత ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చింది. అప్పటి వరకు ఆయన్ను ఎక్కడ ఉంచారో, ఎవరి వద్దకు తీసుకెళ్లారో బయటకు పొక్కకుండా సస్పెన్స్ కొనసాగించింది.

జనసేన పార్టీ నేత జోగినేని మణి చేసిన ఫిర్యాదుపై ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌లో పోసానిపై క్రైం నంబరు 65/2025, అండర్ 196, 353(2), 111 ఆర్/డబ్ల్యు 3(5) ఆఫ్ ది బీఎన్ఎస్ యాక్టు%-%2023 కింద కేసు నమోదైతే సంబేపల్లె ఎస్ఐ భక్తవత్సలం ఆధ్వర్యంలో బృందాన్ని పంపడం సందేహాలకు తావిస్తోంది. మహా శివరాత్రి పండుగ రోజు అని కూడా చూడకుండా పైశాచికంగా వ్యవహరించారు. ఎన్నికల అనంతరం రాజకీయాలకు స్వస్తి చెప్పి, ఏ పార్టీతో సంబంధం లేకుండా కొనసాగుతున్నానని చెప్పినప్పటికీ వినకుండా, అదే రోజు రాత్రికి రాత్రే జిల్లాకు తీసుకు వచ్చిన తీరుపై సర్వత్రా ఆగ్రహం వెల్లువెత్తుతోంది. పైగా నోటీసులో 27వ తేదీ వేసి, 26వ తేదీన అదుపులోకి తీసుకోవడం పట్ల న్యాయవాద వర్గాలు విస్తుపోతున్నాయి. పోసానిని అన్నమయ్య జిల్లా పోలీసులు ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌కు తీసుకు వచ్చిన అనంతరం తొలుత వైద్య పరీక్షలు నిర్వహించారు. గతంలో గుండె సంబంధిత సమస్యలు ఉన్న నేపథ్యంలో స్థానిక పీహెచ్‌సీ వైద్యుడు గురు మహేష్.. బీపీ, షుగర్, పల్స్ పరిశీలించారు. అన్నీ సాధారణంగానే ఉన్నాయని, తీవ్రమైన అనారోగ్య సమస్యలు లేవని తెలిపారు. అయితే గుండె సమస్య కారణంగా సాఫ్ట్‌గా విచారించడం మంచిదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైతే పోసాని కృష్ణమురళి ఆరోగ్యం నార్మల్‌గానే ఉందని వైద్యులు తెలియజేశారు. కాగా, పోసానిని కలవడానికి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి, మాజీ అసిస్టెంట్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సుదర్శన్‌రెడ్డి, పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ నాగిరెడ్డి తదితరులను పోలీసులు అనుమతించ లేదు. తాము పోసానికి వ్యక్తిగత న్యాయవాదులమని, పోసాని వద్ద కాకుండా పక్క గదిలో ఉంటామని చెప్పినా పోలీసులు ఒప్పుకోలేదు.

# తెలంగాణ ప్రాజెక్టులను సర్వనాశనం చేసింది మీరే

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల నుంచి పనులు జరుగుతున్నాయని, ఇప్పుడు అనుమతులు అడగటం సిగ్గు చేటని, వారుచెప్పే మాటల్లో అర్థం లేదన్నారు. మాజీ మంత్రులు మాట్లాడుతున్నవి అబద్ధపు మాటలని చెప్పారు. గత ప్రభుత్వంలో పనులు పూర్తి చేయకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి మాజీ మంత్రి హరీశ్‌రావుకు సిగ్గుండాలన్నారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ ప్రాజెక్టులను ఏ ప్రతిపక్ష నాయకుడికి చూసేందుకు అనుమతి ఇవ్వలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు కడితే అక్కడ ఉన్న స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు సైతం అనుమతి ఇవ్వలేదని గుర్తు చేశారు. తాము భిన్నంగా వ్యవహరిస్తున్నామని, సొరంగ సంఘటనను పరిశీలించేందుకు బీఆర్ఎస్ నాయకులకు అనుమతులు ఇచ్చామని చెప్పారు.

**హెలికాప్టర్‌లో తిరగాలన్న మోజు లేదు**

తాను పాలన మరిచి హెలికాప్టర్‌లో చక్కర్లు కొడుతున్నానని బీఆర్ఎస్ నాయకులు అర్థంపర్థం లేని ఆరోపణలు చేయడం సిగ్గు చేటని, తాను సొరంగంలో చిక్కుకున్న 8 మంది ప్రాణాలను కాపాడటానికే హెలికాప్టర్ ఉపయోగిస్తూ అధికారులతో సమీక్షలు నిర్వహించేందుకే ఇక్కడకు వస్తున్నామని మంత్రి ఉత్తమ్ అన్నారు. తాను పైలట్‌నని, హెలికాప్టర్‌లో తిరిగే మోజు తనకు లేదన్నారు. గత ప్రభుత్వంలో శ్రీశైలం పవర్‌హౌస్‌లో 9 మంది చనిపోతే ఎవరూ పట్టించుకోలేదని, అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి అక్కడకు వెళ్తుంటే దారిలో అరెస్టు చేశారన్నారు. సొరంగ ఘటనను రాజకీయ లబ్ధికోసం బీఆర్ఎస్ మలుచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జగదీశ్‌రెడ్డి మంత్రిగా ఉండి ఎస్ఎల్‌బీసీకి కరెంటు కట్ చేయడంతోనే డీవాటర్ చేయడానికి ఇబ్బందులు ఏర్పడ్డాయని, గత పాలకులు సక్రమంగా పనిచేసి ఉంటే ప్రాజెక్టు ఎన్నడో పూర్తయ్యేదన్నారు. సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, వి.హన్మంతరావు పాల్గొన్నారు.

# అసౌకర్యం కలిగితే క్షమించండి

న్యూఢిల్లీ,: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 45రోజుల పాటు సాగిన మహా కుంభమేళా ఘనంగా ముగిసింది. ఈ నేపథ్యంలో కుంభమేళాను 'ఐక్యతా మహాయజ్ఞం'గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. శతాబ్దాల అణచివేతకు ముగింపు, కొత్త శకం ఆవిర్భావానికి ఇది గుర్తు అని పేర్కొన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులు అసౌకర్యానికి గురైతే క్షమించాలని కోరారు. కుంభమేళా గురించి ప్రధాని గురువారం తన బ్లాగులో రాశారు. 'మహా కుంభమేళా ముగిసింది. ఐక్యత మహా యజ్ఞం పూర్తయింది. ఒక జాతి మేల్కొన్నప్పుడు, వందల సంవత్సరాల నాటి బానిస మనస్తత్వ సంకెళ్లను విచ్ఛిన్నం చేసి, కొత్త చైతన్యంతో శ్వాస తీసుకోవడం ప్రారంభించినప్పుడు.. జనవరి 13నుంచి ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఐక్యత మహాకుంభ్‌లో మనం చూసిన దృశ్యమే కనిపిస్తుంది' అని మోదీ పేర్కొన్నారు. 'ఈ కుంభమేళా ఐక్యతకు ప్రతీక. గత 45 రోజులుగా దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది ప్రతిరోజూ సంగమ తీరానికి తరలి వచ్చారు. పవిత్ర త్రివేణీ సంగమంలో స్నానం చేయాలన్న భావోద్వేగాల ప్రభంజనం భక్తుల్లో పెరుగుతూనే ఉంది. గంగా, యమున, సరస్వతి నదుల సంగమం ప్రతి భక్తుడిలోనూ ఉత్సాహాన్ని, శక్తిని నింపుతోంది. కుంభమేళా నేటి ఆధునిక యుగంలో ప్రణాళికలు, విధానాల రూపకల్పన నిపుణులతో పాటు మేనేజ్‌మెంట్ నిపుణులకు ఒక కొత్త అధ్యయన అంశంగా మారింది. ఇంత గొప్ప కార్యక్రమాన్ని మొత్తం ప్రపంచంలో దేనితోనూ పోల్చలేం. దీనికి సమానమైన ఉదాహరణ మరొకటి లేదు' అని మోదీ రాసుకొచ్చారు. 'సంగమ తీరానికి ఇన్ని కోట్లమంది ప్రజలు ఎలా వచ్చారా అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ కోట్లాది మందికి ఎవరూ అధికారికంగా ఆహ్వానాలు పంపలేదు. అయినా కుంభమేళాకు వచ్చిన ప్రజలు పవిత్ర సంగమంలో పుణ్య స్నానాలు చేశారు, అమెరికా జనాభా కంటే దాదాపు రెట్టింపు మంది పుణ్య స్నానాలు ఆచరించారు. భవిష్యత్తులో దీనినుంచి ప్రేరణ పొంది ఇదే విశ్వాసం, ఐక్యతతో ముందుకు సాగాలి' అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# రేవంత్.. నిరూపించే దమ్ముందా?

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోదీ డబ్బులు ఇస్తేనే తెలంగాణను అభివృద్ధి చేస్తానని రేవంత్ చెప్పారా..? కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకుని ప్రాజెక్టులకు రూపకల్పన చేశారా..?" అని నిలదీశారు. తాను అనేక ఏళ్లుగా తెలంగాణకు సంబంధించిన ఒక్కో ప్రాజెక్టు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సంబంధిత అధికారులతో చర్చిస్తున్నానని తెలిపారు. గతంలో ఉన్న ముఖ్యమంత్రికి కూడా ఉత్తరాలు రాశానని గుర్తు చేశారు. "రేవంత్ బెదిరింపు రాజకీయాలకు భయపడే వారెవరూ లేరు. ఆయన అసమర్థతను కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు రేవంత్ బాధ్యుడవుతారు కానీ.. నేనెందుకు అవుతాను. చేతకాని మాటలు చెప్పి, చేతులు దులుపుకోవాలని చూస్తున్నాడు. మెట్రో రెండో దశకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర రూపాయి లేదు. కనీసం కార్యాచరణ ప్రణాళిక లేదు. ఇవన్నీ పక్కన పెట్టి.. కేంద్రాన్ని, కిషన్ రెడ్డిని బద్నాం చేయాలని చూస్తారా..?" అని కిషన్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు నివేదికను మొన్ననే పంపించారని తెలిపారు. దానిని అన్ని మంత్రిత్వ శాఖలకు పంపాలని, ఆ తర్వాత ప్రధాని కార్యాలయం సమీక్షిస్తుందని, అప్పుడు కేంద్ర మంత్రి వర్గానికి చేరుతుందని వివరించారు. కేంద్రంలో ఒక వ్యవస్థ ఉంటుందని, రేవంత్ దుందుడుకు వైఖరితో మాట్లాడుతున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మైనింగ్ రంగంలో రాష్ట్రాల పాత్ర కీలకమని కిషన్ రెడ్డి అన్నారు. మినరల్ బ్లాకుల వేలం, ఉత్పత్తిపై రాష్ట్రాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పదేళ్లుగా ప్రధాని మోదీ నేతృత్వంలో మైనింగ్ రంగంలో ఎంతో ప్రగతిని సాధించామని తెలిపారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఈ ఏడాది 448 కొత్త ప్రాజెక్టులను అన్వేషించిందని, అందులో 195 క్లిష్టమైన మినరల్ ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల్లో స్వాతంత్ర్యం తర్వాత గనుల తవ్వకం తగ్గిందని, దాన్ని ఒకటిన్నర రెట్లు పెంచామన్నారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డీఎంఎఫ్)లో రూ.లక్ష కోట్లకు పైగా నిధులు జమయ్యాయని తెలిపారు. ఈ నిధుల్లో విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, తాగునీరు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు.

3
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శుక్రవారం 28-2-2025



## ఉపాధి హామీ ద్వారా ఉపాధి పొందండి

### కలెక్టర్ తమిమ్ అన్సరియా


**పెద్దారవీడు అస్త్రం ప్రతినిధి :** మెరుగైన జీవనోపాధి కోసం ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. గురువారం ఆమె మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ సహదిత్ త్రివినాగ్ తో కలిసి పెద్దారవీడు మండలం బద్వీడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రగల్లపాడు హ్యాబిటేషన్ ను సందర్శించారు. స్థానికంగా ఉపాధి హామీ పథకంలో చేపట్టిన ఫారం పాండ్ తవ్వకం పనులను ఆమె పరిశీలించారు. కూలీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. తమకు రోజుకు **260** నుంచి **280** రూపాయల వరకు కూలీ వస్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం సమయంలో స్థానికంగా మిరప తోటల్లో పనులకు వెళుతున్నామని, సాయంత్రం వేళ ఉపాధి హామీ పనులు చేసుకుంటున్నట్లు కలెక్టరుకు వివరించారు. ఈ విధంగా వస్తున్న డబ్బులతో తమ కుటుంబాన్ని పోషించుకొంటున్నామని చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ స్థానికంగా చేపడుతున్న ఉపాధి హామీ పనులను మెరుగైన జీవనోపాధి కోసం వినియోగించుకోవాలని సూచించారు. తమ గ్రామంలో ప్రాథమిక పాఠశాల మాత్రమే ఉన్నదని, హైస్కూలు కావాలని, గ్రామంలో మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు కోరగా, పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసెఫ్ కుమార్ , ఇతర అధికారులు ఉన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చూడండి

### జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా



**దోర్నాల అస్త్రం ప్రతినిధి :** జిల్లాలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశించారు. గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ తో కలిసి ఆమె దోర్నాల మండలంలో పర్యటించారు. చిన్న దోర్నాల గ్రామంలో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. స్థానికంగా ఉన్న మంచినీటి పథకాలు ఎండిపోయాయని, ఈ గ్రామంలో **2**వేల మంది జనాభా ఉన్నారని, **4** ఏజెన్సీల ద్వారా మొత్తం **20** మంచి నీటి ట్యాంకులను రవాణా చేస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా కలెక్టరుకు చెప్పారు. స్థానికంగా ఉన్న జాతీయ రహదారి విస్తరణ పనుల వలన మంచినీటి పైపులు వేయటంలో జాప్యం జరుగుతున్నదని, ఆ పైపులైను త్వరగా వేస్తే సాగర్ నీటిని ఈ గ్రామానికి తీసుకురావచ్చని అధికారులు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో ప్రతి ఇంటికీ మంచినీటి కొళాయి కనెక్షన్ ఉన్నట్లు చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ పైపులైను పనులు త్వరగా పూర్తిచేసేలా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. అనంతరం చిన్న గుడిపాడు, దోర్నాల, గ్రామాల్లో జరుగుతున్నరీ సర్వే పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. బాల శంకరరావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# పొదిలిలో మారుమోగిన శివనామోచ్ఛరణ




## పొదిలిలో కన్నుల పండుగగా రథోత్సవం

## తరలి వచ్చిన వేలాదిమంది భక్తులు

## స్వామినీ దర్శించుకున్న ఎస్పీ దామోదర్

## భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు



**పొదిలి అస్త్రం ప్రతినిధి :** హర హర మహాదేవ శంభో శంకర అనే నినాదాలు పొదిలిలో గురువారం మార్మోగాయి. ఎటు చూసిన శివ నామస్మరణ వినపడింది. వేలాది భక్తుల మధ్య రథోత్స వం కన్నులపండుగ సాగింది.ప్రముఖ శైవక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన పొదిలి పార్వతీ సమేత నిర్మమహేశ్వర స్వామి దేవాలయంలో రథోత్సవం గురువారం కన్నుల పండుగగా ఉత్సాహంగా జరిగింది.దక్షిణ కాశీగా పేరున్న ఈదేవాలయంలో పది రోజులు పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిచారు. తొలుత ప్రజా ప్రతినిధులు, అధికారులు,రథం నిర్మాణదాత తొలి ఉభయదాత కు ఆలయ మర్యాదలతో దేవస్థానం ఈవో నర్రా నారాయణరెడ్డి స్వాగతం పలికారు. రథంపై స్వామివారి ఉత్సవ మూర్తిని ఏర్పాటు చేసి పట్టణంలోని మాడవీధుల్లో రథోత్సవం నిర్వహించారు. గౌరీ శంకరులుగా స్వామి వారు రథంపై భక్తులకు దర్శనమిచ్చారు. అశేషంగా వచ్చిన భక్తులు హరహర మహాదేవ అంటూ స్వామి వారికి నీరాజనాలు పలుకుతూ రథాన్ని లాగేందుకు పోటీ పడ్డారు. పట్టణంలోని చిన్న బస్టాండ్, పెద్ద బస్టాండ్, నిమ్మయ్య హెూటల్, రాఘవేంద్ర సినిమా హాల్ మీదుగా రథోత్సవం సాగింది. ఆనవాయితీ ప్రకారం నిమ్మయ్య హెూటల్ దాటిన తరువాత రథాన్ని లాగేందుకు మహిళలకు అవకాశం కల్పించారు. భక్తులు మండుటెండను సైతం లెక్క చేయకుండా బిందెలతో వారు పోస్తూ కాయకర్పూరంతో పాటు, గుమ్మడికాయలు రథం చక్రాలు కింద ఉంచి వారి మొక్కులు తీర్చుకున్నారు.ఈకార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ పలుపంచుకున్నారు. రథోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణకు వచ్చిన ఆయన తోలుత పోలీస్ స్టేషన్ ను సందర్శించి శివాలయం దగ్గర ఏర్పాట్లగురించిఅరా తీశారు. అనంతరం దేవుణ్ణి దర్శించించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు, విఓ మరియు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనకు ఘణస్వాగతం పలికారు.పట్టణంతోపాటు ఇతర గ్రామాలలోని కొందరు దాతలు వారికీ తోచిన విధంగా అన్నదానం, మజ్జిగ, పులిహోర, మంచినీళ్లప్యాకెట్స్ లను భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులతోపాటు వివిధ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు





## దేశంలోనే అధిక సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం : ఎమ్మెల్యే నాగేశ్వరరావు





**కందుకూరు అస్త్రం ప్రతినిధి :** కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మంగా నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం సంబంధించిన సభ్యత కార్డు లను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు..దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు. దేశంలో ఏ పార్టీకి లేనంత మంది కార్యకర్తలు బలం తెలుగుదేశం పార్టీకి ఉందని, ఇటువంటి పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.పార్టీ కార్యకర్తలకు పార్టీ సభ్యత్వం ఉండి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండేందుకు **5** లక్షల రూపాయల ప్రమాద బీమా ను కల్పించడం జరిగిందని తెలియజేశారు.అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబ పిల్లలకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతూ, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా నాణ్యమైన విద్యను అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, షేక్ రఫీ చదలవాడ కొండయ్య చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీను, వడ్డేళ్ల రవిచంద్ర, పొదపాటి మహేష్, చుండూరి శ్రీను, షేక్ సలాం ముచ్చు వేణు, మధిర మధు, పులి నాగరాజు ముప్పవరపు వేణు, మంగపాటి శ్రీనివాసరావు దివి శ్రీను, గుమ్మడి బ్రహ్మయ్య, కాకుమాని మాల్యాద్రి ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు.



## శ్రీ నారాయణ స్వామి దేవస్థానమునకు పోటెత్తిన భక్తులు

**చంద్రశేఖరపురం అస్త్రం న్యూస్ :** మండలంలోని కోవిలంపాడు-మిట్టపాలెం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలు శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహ ణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇతర జిల్లాల నుండి సైతం అధిక సంఖ్యలో తిరుణాళ్లకు వచ్చారు. శ్రీ నారాయణస్వామి దేవస్థానమును విద్యుత్ దీపాలంకరణతో భక్తులను ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా శ్రీ నారాయణస్వామి సన్నిధిలో నారాయణస్వామి నామస్మరణంతో వేలాది మంది భక్తులు జాగరణ చేశారు వేలాదిమంది స్వామివారికి గండ దీపోత్సవము కార్యక్రమమును భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు జాగరణ ఉండే భక్తుల కోసం ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు హంస వాహన పై ఉత్సవమూర్తులను స్వామివారిని ప్రత్యేక అలంకరణతో మేళ తాళాలు భజంత్రీలు భక్తుల కోలహాలం నడుమ గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు భక్తులు స్వామివారిని కనులారా వీక్షించి కర్పూర నీరాజనాలతో భక్తులు స్వామివారి నామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు.



4
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శుక్రవారం 28-2-2025




# సాగు చేసిన ప్రతి పంట తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి : మండల వ్యవసాయ అధికారి

### రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం పై అవగాహన

చంద్రశేఖరపురం : అస్త్రం న్యూస్: రబీ సీజన్లో సాగు చేసినటువంటి ప్రతి పంట తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ తెలిపారు ఈరోజు చంద్రశేఖరపురం మండలంలోని కంభంపాడు మరియు పెద్దరాజుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు, ముందుగా గ్రామంలో సాగు చేసినటువంటి పప్పు శనగ మరియు జొన్న పంటలను పరిశీలించారు జొన్న పంటలో తీసుకోవలసినటువంటి మేలైన యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించడం జరిగింది, అనంతరం రైతులకు పంటలపై అవగాహన కొరకు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మండల




వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ మాట్లాడుతూ పంట నమోదు మరియు %జుఖ్జ% వేయుటకు చివరి తేదీ మార్చి 3 వ తేదీ ఆ లోపు సాగు చేసిన ప్రతి పంట పంట నమోదు చేయించుకుని పంట నమోదు చేసినటువంటి డీటెయిల్స్ ఒకసారి వెరిఫై చేసుకొని తంబు వేసి ధృవీకరించవలెనని రైతులకు తెలిపారు, అలాగే కంది పంట సాగు చేసినటువంటి రైతులు రైతు సేవా కేంద్రం నందు సిఎం యాప్ నందు మద్దతు ధరకు అమ్ముకొనుటకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు, అలాగే పీఎం కిసాన్ డబ్బులు పడేటటువంటి రైతులు అందరూ కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు సేవా కేంద్రం నందు చేసుకోవాలని తెలిపారు , వ్యవసాయ అనుబంధ రంగాల నుండి ఏ పథకం రావాలన్నా కూడా తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు, ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం కింద ఇచ్చేటటువంటి పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారము, పంటల బీమా, పంట రుణాలు, వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ వర్తిస్తాయని తెలిపారు

రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టరీ పోర్టల్ నందు రైతు వివరాలు నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడి 11అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని తెలిపారు, కావున రైతులు ఆధార్ నెంబరు, ఆధారు నెంబర్ కు లింక్ అయినటువంటి ఫోను నెంబరు మరియు పట్టాదారు పాస్ పుస్తకం లేదా 1 బి తీసుకొని మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్ళినట్లయితే ఫార్మర్ రిజిస్టరీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు, అనంతరం రైతులు మరియు అధికారులు ఫార్మర్ రిజిస్టరీ గురించి ప్రచారం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం. రవి రాజశేఖర్, ఐ. అఖిల్ బాబు మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు

## భైరవకోన దేవస్థానం హుండీ లెక్కింపు



చంద్రశేఖరపురం : అస్త్రం న్యూస్ : మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం, ప్రసిద్ధి పుణ్యక్షేత్రం భైరవకోన శ్రీ భైరవేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా సి ఎఫ్ ఓ (చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్) సుబ్బారావు సమక్షంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. 08 తేదీ నుండి 27 వరకు 2,95,361/అక్షరాల రెండు లక్షల తొంభై ఐదువేల మూడువందల అరవై ఒకటి రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వంశీకృష్ణ రెడ్డి, ముప్పాళ్ళ శ్యాంసుందర్ రాజు , యం. పవన్ కుమార్ రాజు, ఎం. మోహన్ రాజు , యం ఆర్ శ్రీనివాసులు,అర్చక బృందం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో ఘనంగా గండు దీపాల సేవ







### గండు దీపాల సేవకు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

### గండు దీపాల సేవకు వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా చూసిన ఆలయ అధికారి, ఆలయ వ్యవస్థాపక చైర్మన్

చంద్రశేఖరపురం అస్త్రం న్యూస్ : మండలంలోని మిట్టపాలెం గ్రామం లో వెలసి ఉన్న శ్రీ నారాయణ స్వామి వారి ఉత్సవాలు మహాశివరాత్రి పర్వదినాన వేడుకలు ఘనంగా జరిగాయి స్వామివారికి విశేషాది పూజలు అభిషేకాలు అర్చనలు రకరకాల పూలతో అలంకరణలు చేశారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి గిరిరాజు నరసింహ బాబు, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్ని ఆదినారాయణ వారు స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు స్వామి వారికి మొక్కులు చెల్లించుకునేందుకు ఉదయం నుంచి ఒక్కపొద్దులు ఉండి సాయంత్రం స్వామివారికి గండుదీపాలతో చేత పట్టుకొని ఆలయ ప్రాంగణం చుట్టూతా స్వామి వారి పేరు పఠిస్తూ ప్రదక్షిణాలు చేయడం జరిగింది.గండుదీపాల సేవలో భక్తులు వేలాది మంది పాల్గొన్నారు.ఆలయ ప్రాంగణం లోని మాడ వీధులో దీపపు అరుణ కాంతులతో వెలిగిపోయినవి.స్వామి వారి ఆలయం విద్యుత్ దీప కాంతులతో ,విద్యుత్ దేవత మూర్తుల ప్రతిమలతో అలరారుతుంది.మహాశివరాత్రి పర్వదినాన మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి వారిని ఇతర రాష్ట్రాల వారు కూడా స్వామి వారిని సేవించుకొని తరించారు.





# కట్టుకథలు చెప్పి కాలక్షేపం చేస్తే సహించేది లేదు

### జిల్లా కలెక్టర్ తుమీమ్ అన్సరియా

ఎర్రగొండపాలెం అస్త్రం ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టకుండా కట్టుకథలు చెబుతూ కాలక్షేపం చేస్తామంటే చూస్తూ ఊరుకోబోనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. కేవలం సచివాలయ ఉద్యోగులు ఇచ్చే నివేదికలపైనే ఆధారపడకుండా మండల స్థాయి అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆమె స్పష్టం చేశారు. గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాద్ తో కలిసి ఆమె ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పర్యటించారు.అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పలు శాఖల మండల స్థాయి అధికారులతో ఎర్రగొండపాలెం లోని ఎం.పి.డి.ఓ. కార్యాలయంలో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితిని బట్టి డీప్ బోర్లు, ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా లో సహేతుకత ఉండాలని చెప్పారు. ఈ నీటి సరఫరా లో అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. తాగునీటి నాణ్యత నిర్వహణలో నిర్లక్ష్యం ఉండరాదని, క్లోరినేషన్ తో పాటు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. తమకు తాగునీళ్లు లేవని ప్రజలు ఫిర్యాదు, ఆందోళన చేసే పరిస్థితి తలెత్తితే ఆయా మండలాల ఆర్ .డబ్ల్యు .ఎస్. ఏ.ఈ. లతో పాటు ఎం.పి.డి.ఓ. ల పైనా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. తాగునీటి సమస్యల పైనా

స్థానిక ప్రజలతో అధికారులు మాట్లాడాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం కూడా ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్నిచోట్ల ఆయా కేంద్రాలను పది రోజుల్లోగా పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. పి - 4 సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు . మొక్కుబడిగా కాకుండా ఈ సర్వే ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. ఫారం పాండ్స్, అదేవిధంగా ఇంకుడుగుంతల ప్రాధాన్యాన్ని కూడా రైతులకు, ప్రజలకు వివరించి వీటిని నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఫారం పాండ్స్ నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించకుండా కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ చెప్పారు. మిస్సింగ్ సిటిజన్స్ సర్వే, ఆధార్ కార్డు లేని బాలలను గుర్తించి వారికి ఆధార్ కార్డులను మంజూరు చేసేలా తీసుకోవలసిన చర్యలను కూడా వేగవంతం చేయాలని చెప్పారు దీనికి ముందుగాఎర్రగొండపాలెంలోని రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించారు. ఈ ప్లాంట్ సామర్థ్యము, క్లోరినేషన్ చేస్తున్న విధానాన్ని అధికారులు ఆమెకు వివరించారు.



#### ప్రజలతో ముఖాముఖి

తొలుత పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం మండలాలలోని పలు గ్రామాలలో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. పుల్లల చెరువు తహసిల్దార్ కార్యాలయాన్ని, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో రీ సర్వే, మ్యుటేషన్ల తీరును ఆన్లైన్లో పరిశీలించారు. అదే మండలంలోని పిడికిటి వారి పల్లెలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న ఫారం పాండ్ ను పరిశీలించారు. చాపల మడుగు గ్రామంలో పి-4 సర్వేను, ఉపాధి హామీ నిధులతో నిర్మించిన మినీ గోకులం షెడ్డును పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా పై ప్రజలతో మాట్లాడారు. ఈ గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వేను పరిశీలించారు. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీని కోసం ముందస్తుగా రైతులకు నోటీసులు ఇవ్వాలని అన్నారు. చెన్నంపల్లి హ్యాబిటేషన్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని వినియోగంలోకి తేకపోవటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా దీనిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చి తనకు నివేదిక పంపాలని ఆదేశించారు.ఎర్రగొండపాలెం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇంకుడు గుంతలు నిర్మించుకోవటం ద్వారా పరిసరాలు శుభ్రంగా ఉంటాయని, భూగర్భ నీటిమట్టం కూడా పెరుగుతుందని చెప్పారు. అందుకే వీటి నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ ఇంకుడుగుంత అవసరం అన్నారు. ఇదే గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కూడా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో తాగునీటి సరఫరా పై స్థానికులతో ఆమె మాట్లాడారు. మంచినీటిని సరఫరా చేస్తున్న తీరు, వాటి నాణ్యత పరీక్షలపై ఆరా తీశారు.మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం, క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట డ్వామా పి.డి. జోసఫ్ కుమార్ , జడ్పి సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటనాయుడు, ఆర్. డబ్ల్యు. ఎస్. ఎస్.ఈ. బాల శంకరరావు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, డివిజను, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.






## సభ్యత్వ నమోదుతో టిడిపి కార్యకర్తకు

# భరోసా ఎమ్మెల్యే

### డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి

### పార్టీని బలోపేతం చేద్దాం కనిగిరిని అభివృద్ధి చేసుకుందాం




**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** సభ్యత్వ నమోదు తో టిడిపి కార్యకర్తకు భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయమైన అమరావతి గ్రౌండ్స్ నందు నియోజకవర్గంలోని ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం నమోదు చేయించుకున్న వారికి కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం శ్రమించిన ప్రతి నాయకుడు కార్యకర్తకి గుర్తింపు ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీకి ఉన్న సభ్యత్వాలు దేశంలో ఏ పార్టీకి లేదని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీతెలుగు దేశం పార్టీకి కార్యకర్తలే దేవుళ్ళని, ప్రతి కార్యకర్త కష్టపడి ఎన్డీఏ కూటమి విజయానికి కృషి చేశారని, భవిష్యత్తులో కూడా ఇలాగే ఐక్యమత్యంతో పార్టీ పు రోభివృద్ధికి పాటు పడాలని కోరారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని, త్వరలో అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కనిగిరి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేయడం జరుగుతుందని కనిగిరిని కనక పట్టణంగా తీర్చిదిద్దుతానని కార్యకర్తల హర్షద్వానాల నడుమ అన్నారు. రిలయన్స్ ప్లాంట్ త్వరలో కనిగిరి ప్రాంతంలో ఏర్పాటు కానుంది అన్నారు. సభ్యత నమోదులో ప్రతి ఒక్కరు కృషి చేశారని అలాగే సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు సభ్యత కార్డులు పార్టీ శ్రేణులు అందేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుల పర్యవేక్షణలో సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ఐక్యంగా ముందుకు సాగాలి. ప్రతి కార్యకర్త కష్టపడి ఎన్డీఏ కూటమి విజయానికి కృషి చేశారని, భవిష్యత్తులో కూడా ఇలాగే ఐక్యమత్యంతో పార్టీ పూరోభివృద్ధికి పడాలని కోరారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కనిగిరి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేయడం జరుగుతుందని కనిగిరిని కనక పట్టణంగా తీర్చిదిద్దుతానని కార్యకర్తల హర్షద్వారాల మధ్య ప్రకటించారు. సభ్యత నమోదులో ప్రతి ఒక్కరు కృషి చేశారని అలాగే సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు సభ్యత కార్డులు అందేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుల పర్యవేక్షణలో సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బూత్ ఇన్చార్జిల కు క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి సభ్యత నమోదు కార్డులు లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి ,నంబులవెంకటేశ్వర్లు , కొండయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, వేమూరి రామయ్య, వెంకటేశ్వర్లు, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, రాచమల శ్రీనివాసులురెడ్డి, షేక్ జంషీర్, ఫిరోజ్, చింతలపూడి తిరుపాలు, తమ్మినేని వెంకటరెడ్డి, %శ్రీ%, అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి, బుల్లా బాల బాబు, చింతం కిరణ్, షేక్ షరీఫ్, బాలు ఓబుల్ రెడ్డి, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, గుడిపాటి ఖాదర్, లక్ష్మయ్య, ఏం. వెంకటరెడ్డి, తో పాటు నియోజకవర్గ పరిధిలోని బూత్ ఇన్చార్జులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు


కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజవర్గం పట్టభద్రులఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ఉదయం 8 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైంది. ఓటు హక్కు వినియోగించుకున్న అందుకు పట్టభద్రులు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు కొవ్వూరు నియోజకవర్గం 3 మండలాల కి 15 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. తాళ్లపూడి మండలం 3 చాగల్లు నాలుగు కొవ్వూరు మండలానికి 8 పోలింగ్ బూతులు పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. 35 మంది అభ్యర్థులు పోటీ చేసి ఉన్నారు. కొవ్వూరు పట్టణంలో మున్సిపల్ హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న తెలుగుదేశం సీనియర్ నాయకులు పెండ్యాల అచ్చిబాబు . అచ్చిబాబు కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు దిసభ్య కమిటీసభ్యులు కంఠమణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బారాయి చౌదరి కూటమి నాయకులు తో కలిసి పోలింగ్ సరళిని పరిశీలించారు కొవ్వూరు డివిజన్లో పోలింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాయుడు, ఆర్డీవో రాణి సుస్మిత, ఎమ్మార్వో, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ సందర్శించి పరిశీలించి ఓటింగ్ తీరును అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ముగిసే సమయానికి చాగల్లు మండలంలో 2618 ఓట్లకు 1744 పోలింగ్ అయ్యాయితాళ్లపూడి మండలం లో 1935 ఓట్లకు 1260పోలింగ్ అయ్యాయికొవ్వూరు మండలం 5201 ఓట్లకు3483 ఓట్లు పోలయ్యాయి. మొత్తం మూడు మండల పోలింగ్ శాతం 66.51 పోలింగ్ నమోదయింది. ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయు

## ఓటు వేసిన మాజీ మంత్రి



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కొవ్వూరు పట్టణ ప్రభుత్వం ఉన్నంత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి కె ఎస్ జవహర్ గురువారం ఓటు హక్కునువినియోగించుకున్నారు. అనంతరం ఎన్నికల ప్రక్రియను ఆయన పరిశీలించారు. పట్టుభద్రులు అందరూ ఓటు హక్కువినియోగించుకోవాలన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న పిక్కి నాగేంద్ర



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ భాగంగా గురువారం కొవ్వూరు పట్టణ మున్సిపల్ హైస్కూల్ నందు పోలింగ్ కేంద్రం లో తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కూటమి అభ్యర్థి భారీ మెజారితో గెలుపొందుతారన్నారు.

## పొగాకులో అన్య పదార్థాల నిర్మూలన పై శిక్షణ



పొన్నలూరు :అస్త్రం న్యూస్ : పొగాకు బోర్డు కందుకూరు ఒకటవ వేలం కేంద్రం పరిధిలోని చవటపాలెం గ్రామంలో ఆకు రెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్ పొగాకులో అన్య పదార్థాల నిర్మూలన వంటి అంశాలపై రైతులకు , సిబ్బంది కి శిక్షణ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వేలం నిర్వహణ అధికారి ఎమ్ కిరణ్ మాట్లాడుతూ అడుగు ఆకులు వొదిలేసి పక్వానికి వచ్చిన వాటిని మాత్రమే రెలచాలన్నారు. ఆకు అల్లిక సమయం లో టార్పాలిన్ పట్టాలు విడిగా వాడాలన్నారు. గ్రేడింగ్ సమయం లో బుట్టలను అందు బాటులో ఉంచుకొని అన్యపదర్దాలను అందులో వేయాలని చెప్పారు. బారన్ లో కురోమీటర్ వినియోగించాలని దీనివలన అగ్ని ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు. ఇంకా బ్యారెన్ లో క్యురింగ్ సమయం లో తీసుకోవలసిన మెలుకువలు, జాగ్రత్తలను గురించి తెలియజేశారు. సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ శివ కుమార్ మాట్లాడుతూ క్యూరింగ్ ల వారీగా పొగాకు మండెలు పెట్టుకోవాలి అని ఈ సంవత్సరం గ్రేడ్ లు వారీగా మార్కెట్ ఉంటుంది కాబట్టి బేల్స్ కూడా అలానే కట్టుకోవాలి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిపిఐ మేనేజర్ కుమారి శ్రీ లేఖ, పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన ఎమ్మెల్యే దంపతులు

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : కొవ్వూరు నియోజవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు దంపతులు పట్టుభద్రల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజవర్గం దేవరపల్లి ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ బూత్ నందు కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తన సతీమణి సుజాతతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

6
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
తెలంగాణ
శుక్రవారం 28-2-2025

# షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్లేట్ల లొల్లి

### ప్లేటు గ్లాసు తిరిగి ఇవ్వకుంటే డబ్బులు చెల్లించండని హుకుం జారీ చేసిన ప్రిన్సిపల్

### ఎన్ ఓ సి ఇవ్వాలంటే ప్రతి విద్యార్థి 50 రూపాయలు చెల్లించాలి

### విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న జూనియర్ కళాశాల సిబ్బంది

### లక్షలు పెట్టి విద్యార్థులకు అన్నదానం చేస్తుంటే 50 రూ. ప్లేట్ల పంచాయతీ ఏంటో





అస్త్రం ప్రతినిధి:షాద్ నగర్: పరీక్షలు దగ్గర పడుతున్నాయి వచ్చే నెల మార్చి 5,6 తేదీలలో ఇంటర్మీడియట్ పరీక్షలు మొదలుకానున్నాయి. ఈ ఏడాది కొత్త నిబంధనలతో ఇంటర్ వార్షిక పరీక్షల హాల్‌టికెట్లను ఆయా కళాశాలల లాగిన్లలో ఉంచామని ఇంటర్‌బోర్డు తెలిపింది. విద్యార్థులు కళాశాలల నుంచి హాల్‌టికెట్లను తీసుకోవాలని బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య ఇప్పటికే సూచించారు.ఇంతవరకు బాగానే ఉంది షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిబ్బంది హాల్ టికెట్ల విషయంలో కొత్త నిబంధనలకు తెరతీశారు గత డిసెంబర్ నెలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఔదార్యంతో దూరప్రాంతాల నుంచి చదువుకోడానికి వచ్చే పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు అదేవిధంగా పిల్లలు తినడానికి ప్లేట్లను గ్లాసులను కూడా ఆయననే అందివ్వడం జరిగింది అయితే జూనియర్ కళాశాలలో దాదాపు 800 మంది విద్యార్థు ఉండగా 600 ప్లేట్లు మాత్రమే పిల్లలకు పంచడం జరిగింది. అసలు విషయానికి వస్తే ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలంటే కాలేజీ వెబ్ సైట్ లోనే చేసుకోవాల్సి ఉంటుంది. దీనికి విద్యార్థుల నుండి ఎన్‌ఓసి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. అది దేనికో ఒకసారి చూద్దాం ఎన్‌ఓసి సర్టిఫికెట్ జారీ చేయాలంటే మీరు తీసుకున్న ప్లేటు గ్లాసు కళాశాలకు తిరిగి ఇవ్వాలని ప్రిన్సిపల్ నిబంధన విధించాడు.800 మంది విద్యార్థులకు గాను పంచింది 600 ప్లేట్లు అయితే మిగిలిన రెండు వందల మంది విద్యార్థులు అసలు ప్లేటు గ్లాసులు తీసుకోలేదని చెప్తున్నారు. ప్లేట్లు గ్లాసులు తిరిగి ఇవ్వలేని విద్యార్థులు ప్రతి ఒక్కరు 50 రూపాయలు చెల్లించాలని హుకుం జారీ చేశారు. దీంతో విద్యార్థులు చేసేదిలేక 50 రూపాయలు చెల్లించి ఎన్‌ఓసి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. ఎమ్మెల్యే శంకర్ మధ్యాహ్న భోజనం ప్రారంభించిన రోజు ప్లేట్లు పంచిన సమయంలో ఏ ఏ విద్యార్థికి ఇచ్చామన్న కనీస సమాచారం కాలేజీ సిబ్బంది దగ్గర లేకపోవడం గమనార్హం ఇచ్చే ముందు విద్యార్థి పేరు రాసుకొని ఇవ్వాలన్న కనీస ఆలోచన లేకపోవడంతో ఇప్పుడేమో ప్లేటు గ్లాసు ఇస్తేనే ఎన్వోసీ ఇస్తామనడంతో పిల్లలు అయోమయంలో పడ్డారు. కొందరు పిల్లలు ఇక్కడ మేము భోజనం చేయలేదు ప్లేటు గ్లాసు తీసుకోలేదు మొర్రో అని నెత్తి నోరు మొత్తుకుంటున్న కాలేజీ సిబ్బంది వినడం లేదని అంటున్నారు. ఈ విషయమై కాలేజ్ ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డిని వివరణ త్వరగా అలాంటిదేంలేదు కాలేజీకి వచ్చిన ప్రతి విద్యార్థి తీసుకున్నారు అడిగితే ఇప్పుడేమో లేవని చెప్తున్నారు. అందుకే ఇస్తే ప్లేట్లు ఇవ్వండి లేదంటే 50 రూపాయలు చెల్లించండి అని వారిని భయపెట్టడానికి మాత్రమే చెప్పడం జరిగిందని ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని చెప్తూనే విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంచిన రోజు వారి వివరాలు తీసుకోకపోవడం వాస్తవమే కానీ కొత్త విద్యా సంవత్సరంలో వచ్చే పిల్లలకు ఇబ్బంది కలగకుండా ఇలా చేయవలసి వచ్చింది అని వివరణ ఇచ్చాడు. ప్లేటు గ్లాసు ఇవ్వని ప్రతి విద్యార్థి దగ్గర 50 రూపాయలు ఎలా వసూలు చేస్తారు అన్న ప్రశ్నకు మాత్రం సమాధానం దాటవేస్తున్నారు. కానీ కాలేజ్ సిబ్బంది మాత్రం ప్రతి విద్యార్థి దగ్గర డబ్బులు తీసుకుంటూ దొరికిపోవడం వాస్తవం ఎందుకు తీసుకుంటున్నారని వారిని అడిగితే ప్రిన్సిపల్ డబ్బులు తీసుకోమన్నాడు అందుకే తీసుకుంటున్నాం అని సమాధానం ఇస్తున్నారు. పిల్లలు ఇస్తున్న మాట వాస్తవం సిబ్బంది తీసుకుంటున్న మాట వాస్తవం ఇలా నిరుపేద విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ కాలేజీ సిబ్బంది డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమో వారికే తెలియాలి పేద పిల్లలకు విద్యను అందించాల్సిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలె ఇలా వ్యవహరిస్తే మా పరిస్థితి ఏంటని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు



## ఇంటి దారి పట్టిన శివ భక్తులు.. మూట ముల్లే సర్దుకుని రాజన్నకు బాయ్ బాయ్..

అస్త్రం ప్రతినిధి వేములవాడ: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గత రెండు రోజులుగా ఎంతో భక్తిశ్రద్ధలతో నియమా నిష్ఠలతో ఆ మహా దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు నిన్నటి రాత్రంతా జాగరణలు నిర్వహించి ఈరోజు మధ్యాహ్నం మళ్లీ తిరిగోస్తాం చల్లంగా చూడు తండ్రి అంటూ ఆ దేవదేవుడికి ప్రత్యేక మొక్కలు చెల్లిస్తూ ఇంటిదారి పడుతున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన లక్షలాది మంది వచ్చినటువంటి భక్తులు తమ తమ వాహనాలపై మూట ముల్లే సర్దుకుని రాజన్నకు బాయ్ బాయ్ చెప్పుతు వెళుతుండడంతో రాజన్న ఆలయ పరిసరాలతో పాటు పట్టణ పురవీధులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. గత మూడు రోజులుగా నిర్వహించిన జాతర ప్రశాంతంగా జరగడంతో ఆలయ అధికారితో పాటు భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## సొంత ఖర్చులతో రోడ్డుపై ఉన్న గుంతలలో మట్టిని పోసి మరమ్మతులు చేసుకున్న రైతులు



బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి,27): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రామన్నపేట గ్రామం నుండి బోయినపల్లి కస్తూర్బా స్కూలు వెనుక వైపు ఉన్న మట్టి రోడ్డు గుంతల మయం కావడం వలన రాకపోకలకు ఇబ్బందిగా మారింది అందువలన, కోదురుపాక కు చెందిన ఈరవేణి తిరుపతి, బావిగడ్డకు ఉన్న మట్టిని అటువైపు ఉన్న రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందిగా మారడంతో రైతులు ట్రాక్టర్ల ద్వారా సొంత ఖర్చులతో మట్టిని తీసుకొనివచ్చి రోడ్డుపై ఉన్న గుంతలలో పోసి బ్లేడ్ బండి సహాయంతో చదును చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఈరవేణి తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరుపుల మహేష్, చింతలపల్లి భాస్కర్ రెడ్డి, బద్దం గోపాల్ రెడ్డి, అన్నాడి బాల్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఫిర్యాదు చేసిన పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి



గ్రామపంచాయతీ విశ్రాంతి ఉద్యోగి అండదండలతో రోడ్డు ఆక్రమణ
గ్రామపంచాయతీ రోడ్డును ఆక్రమించిన మాజీ ఎంపీటీసీ.

అస్త్రం ప్రతినిధి:ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ మాజీ ఎంపీటీసీ గ్రామపంచాయతీ రోడ్డును దర్జాగా ఆక్రమించి వ్యాపారం చేస్తున్నాడు. ఈ తంగమంతా మేజర్ గ్రామపంచాయతీ విశ్రాంతి ఉద్యోగి అండదండలతో రోడ్డున ఆక్రమించి వ్యాపారం చేస్తున్నాడని, గ్రామపంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానిక కాలనీవాసులు తెలిపారు. పాత రైస్ మిల్ ప్రక్కన, రెడ్ బకెట్ బిల్డింగ్ సముదాయం పక్కనే అప్పటి పంచాయతీ అధికారి 14 ఫీట్లతో రోడ్డును నియమించారు. ఇందుకు ఓ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ,బిఆర్ఎస్ నేత దర్జాగా రోడ్డును ఆక్రమించి ఇనుప చివ్వలు రోడ్డుపైన వేసి వ్యాపారం చేస్తున్నాడు. కాలనీవాసులు పలుమార్లు పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతడికి మేజర్ గ్రామపంచాయతీ విశ్రాంతి ఉద్యోగి అండదండలతో దర్జాగా రోడ్డు కబ్జా చేశాడని విమర్శలు వెల్లి వెతుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని కబ్జాకు గురైన రోడ్డును సిసి రోడ్ గా మార్చి కాలనీవాసులో ఇబ్బందులను పరిష్కారం చేయాలని కోరారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో కూలి మృతి



అస్త్రం ప్రతినిధి: ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన వల్లెపు దేవయ్య వడ్డెర దినసరి కూలి ఓ రైతు వ్యవసాయం పొలం వద్ద బావి పనులు చేస్తున్న క్రమంలో గడ్డపార ప్రమాదవశాత్తు విద్యుత్ తీగకు తగలడంతో విద్యుత్ షాక్ గురైన దేవయ్య అక్కడికక్కడే మృతి చెందాడు ఊపిరి ఉన్నదాని ముస్తాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించిన ఫలితం లేకపోయింది. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు మృతుని కుటుంబ సభ్యులలో విషాదం నెలకొంది ఆస్పత్రి ప్రదేశానికి పోలీసులు చేరుకోగా మృతదేహం అంబులెన్స్ లో రెండు గంటలపాటు ఉండగా ఘర్షణ వాతావరణం చోటు చేసుకోకుండా శాంతి భద్రతలకు విఘాతం కాకుండా సిఐ మొగిలి ఎస్సై గణేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న నేతలు



అస్త్రం న్యూస్.ఎల్లారెడ్డి పేట ప్రతినిధి.ఫిబ్రవరి:27 రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలంలోని అల్మాస్పూర్ గ్రామంలోనీ మల్లన్న గుట్ట మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవములో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, ఎల్లారెడ్డి పేటసింగిల్ విండో ఛైర్మెన్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక కిషన్ లు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పలు పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.



## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్న పట్టభద్రులు,ఉపాధ్యాయులు

అస్త్రం న్యూస్.ఎల్లారెడ్డి పేట ప్రతినిధి ఫిబ్రవరి:27: ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నేడు నిర్వహించిన ఎం ఎల్ సి ఎన్నికల పోలింగ్ లో అధిక శాతం ఓట్లు పోలయ్యాయి.పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థులకు ఓటు వేయడానికి మండలంలోని పలు గ్రామాలకు చెందిన పట్టభద్రులు పోలింగ్ కేంద్రానికి వెల్లి స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎల్లారెడ్డి పేటకు చెందిన కార్తీక్ రెడ్డి మిత్రబృందం,బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య హేమలత దంపతులు వారి కుమారుడు,జిల్లా రెడ్డి సంగం అధ్యక్షుడు గుండా రపు కృష్ణారెడ్డి దంపతులు,స్థానిక ఐ టి ఐ ప్రిన్సిపాల్ మహేందర్ రెడ్డి దంపతులతో పాటు పలువురు బి అర్ ఎస్ పార్టీ కి,కాంగ్రెస్ పార్టీ,బిజెపి పార్టీలకు చెందిన పట్టభద్రులు,ఉపాద్యాయ ఎం ఎల్ సి కి విశ్రాంత ఉపాధ్యాయులు, వర్కింగ్ ఉపాద్యాయులు,జర్నలిస్టులు,అడ్వాకెట్లతో పాటు నూతనంగా ఓటును పొందిన పట్ట బద్రులు తమ ఓటు హక్కును విని యోగించు కున్నారు.ఎల్లారెడ్డి పేట మండలంలోని 1441 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి వుండగా 956 మంది పట్ట భద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కోగా 88 మంది ఉపాద్యాయులు ఉపాద్యాయ ఎం ఎల్ సి కి ఓటు హక్కు కలిగి వుంటే 77 మంది ఉపాద్యాయులు తమ ఓటును నచ్చిన వారికి వేసి రాజ్యాంగం కల్పించిన ఓటు విలువను కాపాడారు.



7
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
తెలంగాణ
శుక్రవారం 28-2-2025

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలించిన కలెక్టర్

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ





అస్త్రం ప్రతినిధి :రాజన్న సిరిసిల్ల ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలోని ఆయా పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణం కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 374,375,376 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 371,372,373 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 187 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, కోనరావుపేట మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 363,364 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని, 183 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, వీర్నపల్లి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 385 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని, 192 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, గంభీరావుపేట మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 379,380 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 189 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 386,387 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 193 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, ముస్తాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 381,382 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 190 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. ఎమ్మెల్సీ పోలింగ్ శాతం జిల్లావ్యాప్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ సాయంత్రము 4.00 గంటల వరకు 61.68 శాతం నమోదు అయింది. అలాగే టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ సాయంత్రము 4.00 గంటల వరకు 94.11 శాతం నమోదు అయింది.



## క్రికెట్ పోటీల్లో భువనగిరి పల్లె యువకుల విజయం

రాజంపేట అస్త్రం ప్రతినిధి: రాజంపేట నియోజకవర్గం నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంటులో మొదటి విజేతగా భువనగిరి పల్లె యువకులు గెలవగా ద్వితీయ శ్రేణి లో రాజంపేట యువకులు గెలుపొందారు.మొదట గెలుపొందిన వారికి 50 వేల 116 రూపాయలు ఛాంపియన్ కప్, రెండవ గెలుపొందిన వారికి 30 వేల నూట పదహారులు, ద్వితీయ ఛాంపియన్ కప్, తృతీయ శ్రేణి బహుమతి 15116/- రూపాయలు తృతీయ ఛాంపియన్ కప్ పెనగలూరు యువకులు గెలుపొందారు. వీరికి బహుమతులు మరియు నగదు , ఎన్డీఏ కూటమి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యా సంస్థల అధినేత ఎస్వీ రమణ గారు , టిడిపి జిల్లా లీగల్సేల్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ,ఊటుకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు జంగల్ రాయుడు , భువనగిరి పల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు కేఎస్ నరసింహా, మేక వారి పల్లి టిడిపి నాయకులు నరసింహనాయుడు ,జనసేన పార్టీ జిల్లా నాయకులు అభి గోపాల్, అగ్రహారం సుధాకర్, డాక్టర్ తోటరామయ్య ఇతర పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బద్వేలులో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు



బద్వేల్ అస్త్రం ప్రతినిధి : బద్వేల్ నియోజకవర్గం నిఘా పెట్టిన ఎక్సైజ్ & ఎన్ఫోర్స్మెంట్ అదికారులు పి.పి కుంట చెక్ పోస్ట్ వద్ద కేజీ గంజాయి స్వాధీనం చేసుకొని ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బద్వేల్ నియోజకవర్గం అదుపులోకి తీసుకున్న వ్యక్తుల నుండి సేకరించిన సమాచారం మేరకు ఎక్సైజ్ సిఐ సీతారామిరెడ్డి. నెల్లూరు జిల్లా మర్రిపాడులో గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.బద్వేలులో విక్రయాలు జరుపుతున్న మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి సుమారు 1.8 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసు నమోదు చేసి నట్లు ఎక్సైజ్ పోలీసుల తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు

### బోయినిపల్లి పోలిగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ అఖిల్ మహాజన్



బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 27): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు, సిబ్బందికి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చుసుకోవాలని ఆదేశాలు ఇచ్చిన ఎస్పీ అఖిల్ మహాజన్. మండలంలోని పోలింగ్ కేంద్రం వద్ద 163 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు బందోబస్తు కొనసాగుతుందని,ఎన్నికలు పూర్తి ఆయన తరువాత రిసెప్షన్ సెంటర్ చేరే వరకు పటిష్ట భద్రత , బందోబస్తు చేయడం జరిగిందని ,ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాద్యాయులు, పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎస్ పి,వెంట బోయినిపల్లి ఎస్ ఐ పృథ్వీదర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

## బోయినిపల్లి లో శివపార్వత్తుల కల్యాణ మహోత్సవం

### అంగరంగ వైభవంగా శివపార్వత్తుల కళ్యాణం





బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 27): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఈ రోజు శివాలయం లో శివ పార్వతులను పట్టు వస్త్రాల తో అలంకరించి వేద పండితుల మంత్రోచ్చారాన పూజలు అర్చనల మధ్య కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది.భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులైన్నారు కళ్యాణం అనంతరం అన్నప్రాసద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## పాము కాటు కు గురై రైతు మృతి



చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 27: పాము కాటు కు గురై రైతు మృతి చెందిన ఘటన చొప్పదండి మండలంలో చోటు చేసుకుంది. చొప్పదండి మండలం లోని రాఘంపేట్, బీరం రాజయ్య పల్లె గ్రామానికీ చెందిన ఎర్రం మల్లారెడ్డి తండ్రి కేశవరెడ్డి 44 సంవత్సరాలు. ఇతను వ్యవసాయం చేస్తుండేవాడు. ఐతే రేవేల్లి శివారులో పొలం పనులు చేస్తుండగా పాము కాటు వేయగా వెంటనే చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి ఇంజక్షన్ వేపించుకొని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినాడు అని మృతుని భార్య మంజుల (39) ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్ ఐ అనుష తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రశాంతా వాతావరణంలో కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు...

41 పోలింగ్ కేంద్రాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయ మరియు విద్యావంతుల ఎన్నికలు.

200 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు.



అస్త్రం ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని సిరిసిల్ల,తంగలపల్లి లోని పలు పోలింగ్ కేంద్రాలు పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు, సిబ్బంది అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదేశాలు ఇచ్చిన ఎస్పీ. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంది.ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు బందోబస్తు కొనసాగుతుందని,ఎన్నికలు పూర్తి ఆయన తరువాత కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ చేరే వరకు పటిష్ట భద్రత , రూట్ బందోబస్తు చేయడం జరిగిందని ,ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాద్యాయులు, పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.ఎస్పి వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## అదనపు కట్నం కోసం భార్యను వేదించిన భర్తకు ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు రూ.3,000/-రూ.జరిమానా



అస్త్రం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల: అదనపు కట్నం కోసం భార్యను వేదించిన భర్తకు ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు రూ. 3000/- రూల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గురువారం తీర్పు వెల్లడించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ముస్తాబద్ ఎస్.ఐ మాట్లాడుతూ.. సిద్దిపేట మండలం పుల్లూరు గ్రామానికి చెందిన వనమా యాదగిరికి ముస్తాబద్ గ్రామనికి చెందిన వనమా లక్మితో 1996 సంవత్సరంలో వివాహం జరిగింది.వీరికి ఇద్దరు అబ్బాయిలు సంతానం కలుగగా, కొన్నేళ్ల తర్వాత అదనపు కట్నం తీసుకురావాలని భార్యను వేదింపులకు గురిచేసేవాడు.వేధింపులు భరించలేక 2015 సంవత్సరంలో ముస్తాబాద్ పోలీస్ స్టేషన్లో వనమా యాదగిరి పై ఫిర్యాదు చేసింది. పోలీసులు వనమా యాదగిరిపై కేసు నమోదు చేసి కోర్టులో అప్పటి %వా×% మారుతి చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించగా ముస్తాబాద్ ఎస్.ఐ. గణేశ్ %జమీ% ఎస్.ఐ.శ్రావణ్ కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ ఐదుగురు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.నిందుతుడు వనమా యాదగిరిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ప్రవీణ్ నిందితునికి.ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు రూ. 3000/- రూల జరిమానా విధించినట్లు ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.



## పట్టభద్రుల ఓటు హక్కను వినియోగించుకున్న బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

బోయినిపల్లి(అస్త్రం న్యూస్ ఫిబ్రవరి ,27): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, పట్టభద్రుల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ఉదయం 08:00 గంటలకు ప్రారంభమైంది ఈ పోలింగ్ సాయంత్రం 04:00 గంటల వరకు కొనసాగుతుంది ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బిఎస్పీ పార్టీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, అయన సతీమణి ప్రసన్న, బోయినిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.


సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
8
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 28-2-2025

# చోడవరం షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఆందోళన

- మూడు కిలోమీటర్లు స్తంభించిన వాహనాలు
- ఫ్యాక్టరీ తీరుపై మండిపడిన రైతన్నలు
- సమాధానం చెప్పని ఎండి
- పోలీసుల జోక్యంతో శాంతించిన ఆందోళనకారులు
- మూడు గంటలు రాకపోకలకు బ్రేక్
- సమాధానం చెప్పలేక పరారైన ఎండి!!!







ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తోన్న గోవాడ చక్కెర కర్మాగారం

**చోడవరం అస్త్రం ప్రతినిధి :** అనకాపల్లి జిల్లా చోడవరం షుగర్ ఫ్యాక్టరీలో యాజమాన్య నిర్లక్ష్యంతో నెలకొన్న సమస్యలపై రైతన్నలు మండిపడ్డారు. దీంతో గంటల కొలది సుమారు మూడు కిలోమీటర్ల వరకు వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.చోడవరం మండలంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత నెలకొంది గత కొంత కాలంగా ఫ్యాక్టరీ క్రషింగ్ ఒక పూట ఆడడం మరొక పొట ఆగిపోవడం తో పశువులుతొ పాటు రైతుల ఇబ్బంది పడుతున్న విషయాన్ని పలుమార్లు ఎండికి చెప్పిన సరే ఎటువంటి ఉపయోగం లేక పోవడంతో ఎట్టకేలకు గురువారం ఉదయం షుగర్ ఫ్యాక్టరీని చెరుకు రైతులు ముట్టడించి ఎండి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. దీంతోసుమారు మూడు గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సంఘటన స్థలానికి చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు తమ సిబ్బందితో చేరుకోగా పోలీసులకు చెరుకు రైతులు మధ్య కొంతసేపు వాగ్వాదం నెలకొంది.చోడవరం షుగర్ ఫ్యాక్టరీ ఎం.డి .స్థానిక శాసనసభ్యులు నిర్లక్ష్యం వల్ల ఫ్యాక్టరీ నిరంతరం పోతుందని ఇప్పటికీ 30 సార్లు పైన అగిపోవడం జరిగిందనీ,

గతంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో షుగర్ ఫ్యాక్టరీ. ఎం.డి.ని కలసి ఈ ప్రాంత వ్యవసాయం చెరుకు మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని ఫ్యాక్టరీని క్రషింగ్ సకాలంలో జరిగే విధంగా చర్యలు చేపట్టాలని. ఫ్యాక్టరీ ఎం. డి. కోరిన .ఆగకుండా క్రషింగ్ చేయవలసిన పరిస్థితి మీ మీద ఉందని తీసుకోవాల్సిన జాగ్రత్తలు నీ పైన ఆధారపడి ఉన్న దానికి సంబంధించి పై అధికారులకు విన్నవించి ఫ్యాక్టరీని ప్రెస్సింగ్ ఆగకుండా చూడాలని తెలియజేసిన ఎండి నిర్లక్ష్యం వహించారన్నారు.కేవలం షుగర్ ఫ్యాక్టరీని ఎం.డి ప్రైవేట్ పరం చేయాలని ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కయి. ప్రతి చిన్న చిన్న కారణంతో ఫ్యాక్టరీ క్రషింగ్ నిలుపుదల చేస్తున్నారున్నారు. షుగర్ ఫ్యాక్టరీ వద్ద 2 రోజుల నుంచి క్రషింగ్ ఆగిపోవడంతో రైతులు ఎద్దులు నీరు గడ్డి తినడం లేక ఇబ్బంది పడుతున్న ఎండి పట్టించుకునే పరిస్థితి లేక రైతులు ఆవేదన చెంది చెరుకు బండ్లు రోడ్డుపై పెట్టి నిరసన తెలియజేసారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యుడు చర్యలు చేపట్టి షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ ఆగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టి రోడ్డుపై బైఠాయించడంతో వాహనాలు స్తంభించి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది దీనిపై స్పందించిన స్థానిక పోలీసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రస్సింగ్ చేయిస్తానని హామీతో నిరసన వీరమాంపజేశారు.లేని పక్షంలో షుగర్ ఫ్యాక్టరీనీ రైతు సంఘం ఆధ్వర్యంలో ముట్టడి చేసి షుగర్ ఫ్యాక్టరీ ఎండికి తగిన గుణపాఠం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

### రాష్ట్ర ప్రభుత్ ఘోర నిర్లక్ష్యమే ఫ్యాక్టరీ దుస్థితికి కారణం!

గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ పై ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు యాజమాన్యం ఆది నుంచి రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తూనే వస్తుంది, ఎట్టకేలకు క్రషింగ్ ప్రారంభించినా రైతులందరూ చెరుకును ఫ్యాక్టరీకి తీసుకొస్తుంటే క్రషింగ్ ను పూర్తిస్థాయిలో చేయకుండా, తరచూ క్రషింగ్ను నిలుపుదల చేయటం, ఒక పూట నడిపించడంతో రోజుల తరబడి పశువులు, ట్రాక్టర్లతో వచ్చిన రైతాంగం ఫ్యాక్టరీ వద్దే పడి కాపులు కాస్తున్నారు. రైతుల్లో ఆక్రోషం కట్టలు తెంచుకొని నేడు ఫ్యాక్టరీ గేటు వద్ద రైతాంగం ఆందోళన నిర్వహించడం, భారీగా ట్రాఫిక్ స్తంభించడం వంటి చర్యలు జరిగాయి, దీనికి పూర్తిగా ఫ్యాక్టరీ యాజమాన్యం,స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఫ్యాక్టరీ పరిస్థితి ఎంత ఘోరంగా ఉంటే ఏ రైతు చెరుకు సాగు చేస్తాడు.రైతులను రోడ్డున పడేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఏమైనా చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే ఈఅసెంబ్లీ సమావేశాల్లోనైనా రాష్ట్రంలో మిగిలిన ఏకైక గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మనుగడ కోసం,వేలాది మంది సభ్య రైతులు కోసం నిధులు విడుదల చేయాలి.ఫ్యాక్టరీని గాడి లో పెట్టడానికి ఇప్పటివరకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటి? ఫ్యాక్టరీ ఈ క్రషింగ్ సీజన్ లో నడపటం కోసం తీసుకొస్తామన్న 5కోట్ల రూపాయలు నిధులేమయ్యాయి? ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? పాలకవర్గ పార్టీల నేతలు(జనసేన), సిఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు ఇచ్చిన వినతిపత్రాలు, విన్నపాలు ఎటుపోయాయి? గత బడ్జెట్ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీలోమాట్లాడుతూ,ఫ్యాక్టరీని డిస్టలరీ/ఇథనాల్ ప్లాంట్ లుగా మార్చాలని, ఏర్పాటు చేయాలని మాట్లాడడం వెనక నిజంగా ఫ్యాక్టరీ అభివృద్ధి దాగి ఉందా? ఫ్యాక్టరీలో సభ్య రైతులు ప్రభుత్వ విధానాలతో చెరుకు సాగు తగ్గి, పూర్తిగా నాశనం అయిపోతుండగా ఇక రైతులకు మిగిలేదేంటి? కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సహకార రంగంలో నడుస్తున్న షుగర్ ఫ్యాక్టరీలను మూసివేసేందుకు చేసే కుట్రలో భాగంగానే, గోవాడ సుగర్ ఫ్యాక్టరీని మూసి వేసేందుకు సిద్ధం చేస్తున్నారు, ఫ్యాక్టరీ ఆస్తులును, భూములు ప్రైవేట్ శక్తులకు కట్టబెట్టే చర్యలు ఇందులో దాగున్నాయని, సభ్య రైతులు, కార్మికులు ఫ్యాక్టరీని కాపాడుకోవడానికి ఐక్యంగా రోడ్డు ఎక్కడం తప్ప మరో మార్గం లేదని, ప్రభుత్వాల మోసపూరిత విధానాలు స్పష్టం చేస్తున్నాయన్నారు.





# పుణ్య స్నానాల తో పోటెత్తిన సాగర తీరం

## శివనామస్మరణలతో మారుమోగిన సాగర తీరం

విశాఖ పట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: శివరాత్రి జాగరణ పుణ్య స్నానాలకు సాగర్ తీరం భక్తులతో పోటెత్తింది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జాగరణ చేసిన భక్తులు పుణ్య స్థానాలకు తరలివచ్చారు.విశాఖసాగర తీరంలో భక్తజన సముద్రం కిటకిటలాడింది. తీరంవెంబడి ఆర్కేబీచ్, తెన్నేటి పార్క్,సీతకొండ, రుషికొండ,తొట్లకొండ,భీమిలి తీరాలలో భక్తిశ్రద్ధలతో శివరాత్రి స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా భక్తులు హరోం హర, మహాదేవ, శంభో శివ శంకర అంటూ జపిస్తూ స్నానాలు ఆచరించడంతో సాగర తీరం వెంబడి శివనామస్మరణలు మారూమ్రోగిపోయాయి. భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు.

# పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన అనకాపల్లి జిల్లా ఎస్పీ



**అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** అనకాపల్లి జిల్లా ఎస్పీతుహిన్ సిన్హా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కసింకోట, బజార్ వీధిలోని ఎం.పీ.పీ పాఠశాల నెంబర్:2 లో ఉన్న 104వ పోలింగ్ కేంద్రాన్ని,అనకాపల్లి, జీ.వీ.ఎం.సీ (మెయిన్ స్కూల్) రిసెప్షన్ సెంటర్ నుసందర్శించారు. అక్కడ తీసుకుంటున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. అలాగే, స్థానిక పోలీసు అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్శనలో అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ టీ.వి. విజయ్ కుమార్, కసింకోట ఎస్సై మనోజ్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్

## స్థానిక ఎన్నికలు మాదిరిగా శిభిరాలు ఏర్పాటు

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రశాంతంగా గురువారం జరిగింది. పోలింగ్ బూత్ నెంబరు 84లో 63 మంది ఉండగా అందులో 62 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు 22 మందికి 22 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 41 మందికి 40 మంది హాజరయ్యారు. పోటీలో ఉన్న అభ్యర్థుల బ్యాలెట్ నమూనాలతో ఎవరికి వారు శిభిరాలు ఏర్పాటు చేశారు. పాకలపాటి రఘువర్మ బ్యాలెట్ నమూనాతో ఉన్న శిభిరాన్ని రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్, నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మామిడి దుర్గారావు ఓటింగ్ సరళని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ టి. మల్లేశ్వరరావు, అదనపు ఎస్ఐ పి. రాములమ్మ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తరఫున ఎవరికి వారు టెంట్లు వేసి శిబిరాలు నిర్వహించారు మండల టిడిపి నాయకులు సూర్యనారాయణ, గొర్లె దేవుళ్ళు, తమదాన ప్రసాద్ జనసేన మహిళా నాయకురాలు ఆవుగడ్డ కృష్ణవేణి, నౌడు అప్పారావు, సింహాచలం నాయుడు, గేదెల సింహాద్రప్పుడం, పెద్దాడ వెంకటరమణ, ప్రకాష్, ఎర్రయ్య దొర, సిపిఎం నాయకుడు డి. వెంకన్నపాల్గొన్నారు.



# మార్చి 14 న ఉత్తరాంధ్ర పాడి పశువుల పాల పోటీలు



**చీడికాడ అస్త్రం ప్రతినిధి:** పశు సంవర్ధక శాఖ, బొవైన్ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఆద్వర్యంలో విజయనగరం జిల్లా తోటపాలెంలో నిర్వహించు ఉత్తరాంధ్ర పాడి పశువుల పాల పోటీలలో పాడి రైతులందరూ ఉత్సాహవంతంగా తమ దగ్గరున్న అధిక పాల దిగుబడినిచ్చే పశువులను తీసుకొచ్చి పాల్గొనాల్సిందిగా పాడేరు డివిజన్ ఉప సంచాలకులు డా. సి. హెచ్ నరసింహులు తెలిపారు. చీడికాడ మండలంలోని వింటిపాలెం, జి. కొత్తపల్లి, అడవి అగ్రహారం గ్రామాలలో పర్యటించి అధిక పాల దిగుబడినిచ్చే పశువులను గుర్తించి పాడి రైతులను పాల పోటీలు కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. పోటీలో పాల్గొనదలచిన పాడి రైతులు మార్చి 14 న మధ్యాహ్నం 3 గంటల లోపు పోటీలకు హాజరవ్వాలన్నారు. పాడి రైతులు తమ వద్ద ఉన్న రోజుకు 20 లీటర్లు పాలిచ్చే హెచ్ఎఫ్ ఆవులు, 16 లీటర్లు పాలిచ్చే జెర్సీ ఆవు, 2 లీటర్లు పాలు ఇచ్చే ఒంగోలు, 8 లీటర్లు పాలిచ్చే గేదెలను పాల పోటీలకు తీసుకురావచ్చని తెలియజేశారు. పోటీలో పాల్గొనే ప్రతి పశువునకు రోజుకు 30 కేజీల వరకు పచ్చగడ్డి, 8 కేజీల ఎండుగడ్డి, 50 కేజీల దాణా, కేజీ మినరల్ మిక్షర్, స్టీల్ పాల కేన్, 50 లీటర్ల ప్లాస్టిక్ నీటి తొట్టి ఇవ్వబడును. పోటీలో పాల్గొనే రైతులకు ఉచిత వసతి, బోజన సదుపాయం, పశువును తీసుకెళ్లేందుకు రవాణా ఛార్జీలు ఇవ్వబడునని తెలిపారు. జెర్సీ, హెచ్. ఎఫ్, ముర్రా, ఒంగోలు, దేశీయ జాతులు, గిర్, సాహివాల్ మొదలైన ఆరు విభాగాల్లో మొదటి బహుమతి 50000/-,. రెండవ బహుమతి 40000/-, మూడవ బహుమతి 30000/- ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా, చిట్టి నాయుడు, పశు వైద్యులు డా, గాయత్రి దేవి,డా, గణేష్, పశు సంవర్ధక సహాయకులు రాజేష్, గంగునాయుడు, మాధవి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం.

## ఎపిటీఎఫ్,యూటీఫ్ మధ్య గట్టిపోటి

## పోలింగ్ సరళిని అడిగితేలుసుకొన్న దొన్ను దొర

**డుంబ్రిగుడ , అస్త్రం ప్రతినిధి :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ గురువారం డుంబ్రిగుడ మండల కేంద్రం లో గల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎపిటీఎఫ్ , యూటీఫ్ వారు శిభిరాలు ఎవరికీ వారే ఏర్పాటు చేసుకొన్నారు.పాకలపాటి రఘువర్మ బ్యాలెట్ నమూనాతో ఉన్న శిభిరాన్ని ఎపి ఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ జోనల్ చైర్మన్ ఎస్ దొన్ను దొర, సందర్శించి ఎన్నికల ఓటింగ్ సరళని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, ను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ పాపి నాయుడు , పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తరఫున ఎవరికి వారు టెంట్లు వేసి శిబిరాలు నిర్వహించారు మండల టిడిపి నాయకులు మంద్యాగురు స్వామి , బొంజుబాబు,టీచర్స్ మండల ఎపిటీఎఫ్ అధ్యక్షులు ఎ బొబ్బిలి, తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఎపిటీఎఫ్,యూటీఫ్ మధ్య హోరహోరిగా జరిగింది.



9
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 28-2-2025

# పాత్రికేయుడిపై రాజకీయం దాడి !!!



## అభివృద్ధి పనులు ఎమ్మెల్సీ ఎలక్షన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో

కొయ్యూరు : అస్త్రం ప్రతినిధి: కొయ్యూరు మండలం లో గల ఎమ్ఎల్ సి ఎన్నికల కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ సజావుగా నిర్వహించాలని సిబ్బందికి సూచించడం జరిగిందని ఎంపిడిఓ ఏస్ కే వి. ప్రసాద్ ఒకప్రకటనలో తెలిపారు. అలాగే "రత్నంపేట" "రావనాపల్లి" గ్రామాలలో వున్న డబ్ల్యుపిసీ షెడ్లను తనిఖీ చేశామన్నారు. అలాగే ఈ షెడ్ల నిర్మాణ వ్యయాన్ని లెక్క కట్టి ఆ రిపోర్ట్ ను నేటి సాయంత్రం లోపు పంపవలసినదిగా ఇజనీరింగ్ అసిస్టెంట్ల నుఆదేశించామన్నారు. ఈ షెడ్లను వారం రోజుల వ్యవదిలోగా ఫంక్షన్ స్థితికి తీసుకురావాలని సెక్రటరీ ని ఆదేశించినట్టు ఎంపీడీఓ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం



చోడవరం అస్త్రం ప్రతినిధి: మండలం లోని వెంకన్నపాలెం 33/11 కె.వి. సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 02.00 వరకు విద్యుత్ ఉండదని ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్. ఆపరేషన్ ఇంజనీరు వి.డి.వి.వర్మ తెలిపారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ 24 వర్క్ లో భాగంగా నాణ్యమైన విద్యుత్ కొరకు సబ్ స్టేషన్ లో మరమ్మతులు జరుపుతున్నారని అన్నారు. మండలంలోని వెంకన్నపాలెం, గోవాడ, అంభేరుపురం, గజపతినగరం, గంధవరం, నరసపురం, యమ్. కొత్తపల్లి, ముదుర్తి, జుత్తాడ, సింహాద్రిపురం, రాయపురాజుపేట, శేమునాపల్లి, భోగాపురం గజపతినగరం,వరుకు విద్యుత్ అంతరాయము ఏర్పడుతుందని తెలియజేశారు. కావున ప్రజలు సహకరించవలసింది గా కోరారు.

## ఐటీడీఏ క్వార్టర్స్ లలో బోరు మరమ్మత్తులు



ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి: మండల కేంద్రంలోనీ ఐటీడీఏ క్వాటర్స్ లో ఇటీవల మరమ్మతులకు గురైన బోరు బావిని సమ్మర్ క్రాస్ లో భాగంగా స్థానిక ఇన్చార్జ్ ఎంపీడీవో వి సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 23 పంచాయతీ పరిధిలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సమ్మర్ క్రాస్ కార్యక్రమం ద్వారా బోరుబావిలను మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. దీంట్లో భాగంగానే ఐటీడీఏ క్వార్టర్స్ లో మరమ్మత్తులకు గురైన బోరుబావిని బోర్ మెకానిక్ సహాయంతో మరమ్మత్తులు చేపడుతున్నామన్నారు. మండల ప్రజలు దీని తమ తమ గ్రామంలో మరమ్మతులకు గురైన బోరులు ఉంటే ఎంపీడీవో కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు. మెకానికులను సహాయంతో మరమ్మత్తులకు గురైన బోరుబావులను మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు త్రాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బోరు మెకానిక్ వెంగడ రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### గాయలతో ఆసుపత్రి లో చేరిక.
### ప్రైమ్ 9న్యూస్ రిపోర్టార్ రాంబాబు పై సర్పంచ్ దాడి???
### పాత్రికేయులకు రక్షణ లేదా!





డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి: పాత్రికేయుల పై ఏదో ఒక చోట రాజకీయ నేతలు దాడులు చేస్తూనే ఉన్నారు.ఈ నీచ సంస్కృతి మారేదెప్పుడో ఇకమీదట పాత్రికేయుల మీద ఇలాంటి దుచర్య జరిపే వారికోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకొని వచ్చి రిపోర్టార్స్ పై దాడులను అరికట్టి అన్యాయని ఎత్తి చూపేలా స్వేచ్ఛ కలిపించాలి. మంగళవారం ప్రైమ్ 9రిపోర్టార్ పై జరిగిన సంఘటన వెలుగులో వచ్చింది.అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం డుంబ్రిగుడ మండలంలోనిసొవ్వ పంచాయతీ.కొరంజిగూడ గ్రామం లో నివసిస్తున్న జన్ని రాంబాబు అనే వ్యక్తి ప్రైమ్9 న్యూస్ ఛానల్ లో అరకు రిపోర్టర్ గా పని చేస్తున్నారు.వృత్తి రీత్యా గ్రామం లో మంజూరు అయినటువంటి వీధి దీపాలు, సంక్షేమ నిధులు కై డుంబ్రిగూడ రిపోర్టర్లు చేత న్యూస్ వార్త పత్రికలు రాయిస్తున్నావని పూర్తిస్థాయిలో విద్యుత్ బలుపులు లేవని నువ్వు రాయిస్తున్నావని తనపై దాడి చేసారనీ,అలాగే పార్టీ పరంగా కూడా కూటమి లో మూడు పార్టీలు ఉంటే మాత్రం నన్నేమి ఏం పీకలేరు అంటూ రాంబాబు రిపోర్టర్ పై దాడి చేసారు, సొవ్వ పంచాయతీ పరిధిలో పూర్తిస్థాయిలో కరెంట్ బల్బులు లేవని స్థానికులు అంటున్నా సరే పట్టించుకోకుండా మీడియా వ్యక్తి పై దాడి కరెక్ట్ కాదు, సొవ్వ పంచాయితీ పొండోయి సొయిత సర్పంచ్ కొడుకు అశోక్ కుమార్, జన్ని రాంబాబు పై హత్య ప్రయత్నం చేసారు.రాంబాబు వారి వద్దనుండి తప్పించుకుని అరకు వేలి ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి: మండల కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల 1 లో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మొత్తం ఓటర్లు 61 మందికి గాను 53 మంది ఓటర్లు తమ ఓట్లు వినియోగించుకున్నారు. దీంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసాయి. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పాడేరు ఎస్ఐ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓట్లు వేసేందుకు ఉదయం 8 గంటల నుండి ఓటర్లు సాయంత్రం 4 గంటల వరకు మా ఓటు హక్కునువినియోగించుకున్నారు. పోలీసు బందోబస్తు కార్యక్రమంలో ఏ ఎస్ ఐ తిరుపతి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు రెవిన్యూ సిబ్బంది, ఉన్నారు.

## నాటు సారా తయారీకి సిద్ధంగా ఉన్న పులుపు ధ్వంసం

**1600 వందల పులిసిన బెల్లపు ఊట ధ్వంసం.**

**10 లీటర్ల నాటు సారా స్వాధీనం**

**ఒక వ్యక్తిని అరెస్టు మూడు కేసులు నమోదు.**



దేవీపట్నం అస్త్రం ప్రతినిధి: అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్నెంట్ ఆదేశాల మేరకు రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్ సిబ్బందితో కలిసి మండలంలో పర్యటించారు. కార్యక్రమం మొదలై నప్పటినుండి దేవీపట్నం మండలంలోనీ దేవారం,చిన్న భీంపల్లి గ్రామాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎక్సైజ్ సీఐ శ్రీధర్. నాటు సారా తయారీకి సిద్ధంగా ఉన్న 1600 లీటర్ల పులిసిన బెల్లపు వూటను ధ్వంసం చేసి మూడు కేసులు నమోదు చేశారు. అదేవిధంగా ఎస్. రామన్నపాలెం గ్రామంలో దాడులు చేసి పది లీటర్ల నాటు సారాని స్వాధీన పరుచుకొని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని సీఐ శ్రీధర్ పలు వాట్సఅప్ గ్రూపుల ద్వారా సమాచారం అందించారు.నవోదయం కార్యక్రమం మొదలైన కారణం చేత సదరు పాత నేరములలో ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయించడం జరిగిందన్నారు. పాత ముద్దాయిలు నాటు సారాను తయారీ మానుకుని వేరే వృత్తులు ఎంచుకోవాలని సందేహాన్ని ఇచ్చారు. కొత్త వ్యక్తులు నాటు సారాయి తయారీలోకి రాకుండా అవగాహన సదస్సులు నిర్వహించారు. ఒకవేళ ఎవరివద్దనైనా నాటు సారా సంబంధిత సమాచారం ఉన్న రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ కు సమాచారం అందించగలరని సమాచారం ఇచ్చిన వ్యక్తి వివరాలు గోప్యంగా ఉంచుతామని రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్ అన్నారు. ఎవరైనా అక్రమ నాటు సారా తయారుచేసిన, అమ్మిన,రవాణా చేసిన, వాటిని ప్రోత్సహించిన ఎంతటి వారిపైనైనా చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ శ్రీధర్ హెచ్చరించారు.చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



## దుగ్గిరెడ్డి సుబ్బమ్మ అన్నదాన సత్రంలో కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన

### భక్తులను ఆకట్టుకున్న జానపద నృత్య ప్రదర్శన




చంద్రశేఖరపురం అస్త్రం న్యూస్ : మండలంలోని శ్రీ నారాయణ స్వామి దేవస్థానము నందు మహాశివరాత్రి వేడుకల సందర్భంగా దుగ్గిరెడ్డి సుబ్బమ్మ అన్నదాన సత్రంలో కమిటీ ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తులు తిరుణాలకు వచ్చిన సందర్భముగా భోజనాలను ఏర్పాటు చేశారు అనంతరం జాగారణ చేస్తున్న భక్తుల కోసం కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి కూచిపూడి జానపద నృత్య కళాకారులు అద్భుతంగా ప్రదర్శించిన నటన భక్తులను ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా కళాకారులను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైసీపీ కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గి రెడ్డి జయ రెడ్డి, అమడసాని బాల కేశవరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు డి మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, అనికాలపల్లి సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, ముడియాల నారాయణరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

చోడవరం అస్త్రం ప్రతినిధి : శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం ఈ జిల్లా ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలు అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో ప్రశాంతంగా ముగి సాయి.ఉపాధ్యాయులు ఉదయం నుంచి తమ ఓటు వినియోగించుకునిందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుంటు న్నారు.చోడవరంలో సుమారు 307 ఓట్లు చోడవరం గర్ల్స్ హై స్కూల్ లో ఎటువంటి ఘర్షణలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. పోలింగ్ శాతం55 శాతం180 ఓటర్స్ ఓటు వేశారు.